

నేడు వాడవాడలా

# సీతారాముల కళ్యాణం..

**ముస్తాబైన దేవాలయాలు...**

**పెళ్లి కళను సంతరించుకున్న గ్రామీణ ప్రాంతాలు...**

**పాతూరు శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి ఆలయంలో అఖండ రామ భజన**

**కోదండ రామస్వామి దేవాలయంలో ప్రారంభం కానున్న బ్రహ్మోత్సవాలు...**

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం వాడవాడలా సీతారాముల కళ్యాణాన్ని ఆయా దేవాలయాల కమిటీల ఆధ్వర్యంలో శాస్త్రక్తంగా నిర్వహించనున్నారు. రంగురంగుల విద్యుత్ దీపాలంకరణతో ఇప్పటికే ఆయా దేవాలయాలు కాంతులీనుతున్నాయి. గ్రామీణ ప్రాంతాలు పెళ్లి కళను సంతరించుకున్నాయి. అనంతపురం ఒకటవ రోడ్డు శ్రీ కాశీ విశ్వేశ్వర కోదండ రామాలయంలో శ్రీరామ బ్రహ్మోత్సవాలు నేటి నుండి ప్రారంభం కానున్నాయి. ప్రతిరోజు స్వామి వివిధ వాహనాలలో సాయంత్రం భక్తులకు దర్శన

మిగతా 3లో

17వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
బుధవారం | 17 ఏప్రిల్ 2024 | పేజీలు 15

# మీకు మంచి జరిగి ఉంటేనే ముఖ్యమంత్రి జగన్‌ను ఆశీర్వదించండి..

**కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి మక్బుల్, ఎంపీ అభ్యర్థి శాంతమ్మను గెలిపించండి**



**మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి**

**తీరు మార్చుకోని చంద్రబాబుకు తగిన బుద్ధి చెబుదాం**

**నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :** జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో మీకు లబ్ధి చేకూరి ఉంటేనే వచ్చే ఎన్నికల్లో మళ్లీ జగన్మోహన్ రెడ్డిని ఆశీర్వదించి ముఖ్యమంత్రిగా గెలిపించాలని రాయలసీమ రీజినల్ కోఆర్డినేటర్, మంత్రి పెద్దిరెడ్డి రామచం ద్రారె డ్డి ప్రజలను కోరారు. మంగళవారం మండ లంలోని పెడపల్లి గ్రామంలో వ్యాపారవేత్త రమేష్ హరీష్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో వైసిపి నాయకులు, కార్యకర్తలుతో పాటు మండల ప్రజలు పాల్గొన్నారు. మంత్రి మాట్లాడుతూ గతంలో 14 సంవత్సరాలు అధికారం కట్టబెడితే రాష్ట్ర ప్రజల కనీస అవసరాలు తీర్చకుం డా పార్టీ కార్యకర్తలకు, సొంత మనుషులకు దోచిపెట్టిన చంద్రబాబు నాయుడుకు రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్ప డానికి రాష్ట్ర ప్రజలం దరూ సిద్ధంగా ఉం డాలని మంత్రి పేర్కొ న్నారు. మీకు మంచి జరిగింటేనే నన్ను ఆశీర్వదించండని అడుగుతున్న మా నాయకుడు మిమ్మల్నే ప్రచారకర్తలుగా ఎన్ను కున్నారు. గడచిన ఐదేళ్లలో రెండు సంవత్సరాలు కరోనా తో ఇబ్బందులు ఎదు ర్కొన్న ఇచ్చిన హామీలన్నీ పూర్తిగా అమలు చేసిన సీఎం జగన్మోహన్ రెడ్డికి రైతు లతో పాటు మహిళా సంఘాల రుణమాఫీలు, ఇంటికో ఉద్యోగం అంటూ ఇచ్చిన హామీలన్నీ గోడ మీద రాతలకే పరిమితం చేసిన చంద్రబాబుకి తేడా గమనించి నిర్ణయం తీసుకోండన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ఇంటి వద్దకే చేర్చడానికి పరిపాలనను ప్రజల చేరువు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పా టు చేసిన వాలంటరీ వ్యవస్థ సచివాలయం వ్యవస్థ ప్రజల వద్దకు పాలన అనే విధంగా ఉంది కాబట్టి మరొకసారి వైయస్సార్ పార్టీ ని గెలిపించాలని ప్రతి ఒక్కరిని కోరారు. పేదరికం కొలబద్ధగా తీసుకొని కులం, మ తం, ప్రాంతంతో పాటు రాజకీయాలు చూడ

మిగతా 4లో



# గెలిచేది మేమే.. అభివృద్ధి చేసేది మేమే!!

- **నడిమివంకకు శాశ్వత పరిష్కారం చూపిస్తాం**
- **ఎన్నికల ప్రచారంలో దగ్గుపాటి హామీలు**
- **మూడు డివిజన్లలో దగ్గుపాటికి అనూహ్య స్పందన**

**అనంతపురం బ్యూరో, మేజర్‌న్యూస్:** ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల్లో గెలిచేది మేమే.. నగరాన్ని అభివృద్ధి చేసేది కూడా మేమేనని అనంతపురం అర్బన్ టీడీపీ అభ్యర్థి దగ్గుపాటి అన్నారు. మంగళవారం సాయంత్రం నగరంలోని 41,45,47 డివిజన్ ఇంచార్జ్‌లు దళవాయి పెద్ద మారెప్ప, సిమెంటు పోలన్న, దలవాయి వెంకట నారాయణ వెంకట రమణ బోర్ వెల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. 4వ రోడ్డులో దగ్గుపాటికి ఘన స్వాగతం లభించింది.భారీ గజమాలను దగ్గుపాటికి వేసి స్థానికులు అభిమానాన్ని చాటుకు న్నారు. స్థానికంగా వడ్డెర్లు పెద్ద ఎత్తున తరలివచ్చి..బాణా సంచా కాలుస్తూ,

మిగతా 02 ››

# జగన్‌కు ఇంటి దారి పట్టిస్తాం..!

- **ఉమ్మడి పార్టీలతో రాష్ట్ర అభివృద్ధి సాధ్యం**
- **చంద్రబాబు విజన్ ఉన్న నాయకుడు**
- **మన 3పార్టీలు కలిసి పని చేస్తే.. జగన్ కు ఇంటి దారే..**
- **టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులతో మాజీ మంత్రి పరిటాల సునీత**
- **తన నివాసంలో మూడు పార్టీల సమన్వయ కమిటీ సమావేశం**
- **హిందూపురం పార్లమెంట్ అధ్యక్షుడు అంజినప్పతో కలిసి క్యాడర్ కు దిశానిర్దేశం**
- **టీడీపీలోకి మరింత మంది చేరిక.. విజయం ఎంతో దూరంలో లేదన్న సునీత**



**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్** టీడీపీ, జనసేన, బీజేపీలు కలసికట్టుగా సమన్వయంతో పని చేస్తే.. జగన్ రెడ్డికి ఇంటి దారి తప్పదని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. అనంతపురంలోని తన నివాసంలో రాప్తాడు నియోజకవర్గానికి సంబంధించి టీడీపీ, బీజేపీ, జనసేన నాయకుల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీలకు చెందిన ముఖ్యనాయకులతో పాటు రాష్ట్ర, పార్లమెంట్ పార్టీ కమిటీల నాయకులు, మండలపార్టీ అధ్యక్షులు, మండల ప్రధాన కార్యదర్శులు, క్లస్టర్ ఇంచార్జ్‌లు, మాజీ ఎంపిపిలు, మాజీ జెడ్పిటీసిలు, మాజీ ఏ.ఎమ్.సి చైర్మన్‌లు, సాధికార సమితి కన్వీనర్లు హాజరయ్యారు.

మిగతా 04 ››



# ప్రచారంలో దూసుకెళ్తున్న ఫయాజ్

**కేతిరెడ్డి పెద్దారెడ్డి కి అండగా తాడిపత్రి లో ప్రచారం**

**తన డివిజన్ పరిధిలో ఉన్న వార్డులలో విస్తృతంగా ప్రచారం**

**వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని గెలిపించండి**

**రాష్ట్ర భవిష్యత్తుకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని ఆదరించండి**

**హీరాపురం ఫయాజ్ బాషా పిలుపు**

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** రాష్ట్ర భవిష్యత్తును తీర్చిదిద్దే ఎన్నికలు ముందర ఉన్నాయని రానున్న ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి భవిష్యత్తును తీర్చిదిద్దాలని తాడపత్రి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మైనార్టీ నాయకుడు హిరాపురం ఫయాజ్ పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలోని రెండు మూడు డివిజన్లలో ఆయన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. తాడపత్రి శాసనసభ్యునిగా కేతిరెడ్డి పెద్దారెడ్డికి, అనంతపురం పార్లమెంటు సభ్యునిగా మాలగుండ్ల శంకర్ నారాయణ కు ఓటుతో ఆదరించాలని కోరారు. రాష్ట్రంలో గత ఐదేళ్లుగా సాగిన

మిగతా 04 ››

# జల్లిపల్లిలో అగ్ని ప్రమాదం

- **యువతి సజీవ దహనం**
- **మహిళకు తీవ్ర గాయాలు**
- **హోటల్ లో గ్యాస్ లీక్ అయి చెలరేగిన మంటలు**
- **ఆకాశాన్నంటిన అగ్ని కీలలు**
- **మంటలను ఆర్పిన స్థానికులు**
- **అనంత జిల్లాలో ఏం జరుగుతోంది**
- **రోజురోజుకు పెరుగుతున్న అగ్ని ప్రమాదాలు**



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** జిల్లాలో అగ్ని ప్రమాదాల సంఖ్య రోజకు పెరిగిపోతుంది. రెండు రోజుల క్రితం నగరంలోని గుత్తి రోడ్డులో భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుని పెద్ద ఎత్తున ఆస్తి నష్టం సంఘటన మరువకముందే జిల్లాలోని కూడేరు మండలం జల్లిపల్లి గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. జల్లిపల్లి గ్రామంలోని జాతీయ రహదారి సమీపంలో హోటల్ నడుపుకుంటూ అదే గ్రామానికి చెందిన నాగభూషణం జ్యోతి దంపతులు జీవిస్తున్నారు. రోజు మాదిరిగానే కుటుంబం ఎంతో కష్టపడుతోంది.. ఇటీవల ఇంటర్మీడియట్ పరీక్షలు ముగియడంతో వారి

మిగతా 03 ››

## నేడు కందుకూరి వీరేశలింగం అవార్డుల ప్రదానోత్సవం...

### లలిత కళా పరిషత్ కార్యదర్శి గాజుల పద్మజ

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** పద్మశ్రీ కల్లూరు సుబ్బారావు లలిత కళా పరిషత్ లో బుధవారం సాయంత్రం 6 గంటలకు తెలుగు నాటక రంగ కళాకారుల దినోత్సవాన్ని పురస్కరించుకొని కందుకూరి వీరేశ లింగం అవార్డుల ప్రధానోత్సవం సభ నిర్వహిస్తున్నట్లు లలిత కళా పరిషత్ కార్యదర్శి గాజుల పద్మజ తెలిపారు. ఈ సభలో కళాకారులు కేసప్ప నాయుడు, జెకె రామాంజనేయులు, ఆనంద్, దయానంద్, ఉంగరాల శ్రీనివాసులు, రాధా రాణి, సత్యనారాయణ బాబు, కృష్ణంరెడ్డిపల్లి నారాయణస్వామి లకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా అవార్డులను ప్రధానం చేయనున్నట్లు పేర్కొన్నారు.

## సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీరామ నవమి వేడుకలు

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** ఎన్నో సంవత్సరాలుగా వస్తున్న శ్రీరామ ఉత్సవాలను సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో తపోవనం లోని శివశక్తి సాయి దేవాలయంలో నిర్వహించనున్నారు. రేపు ఉదయం 9 గంటల నుండి 10 గంటల వరకు , ఎదుర్కోలు ఉత్సవం 10 గంటల నుండి 11 గంటల వరకు శ్రీరామదండువారిచే తారక మంత్రము 108 సార్లు పారాయణం.అనంతరం 11 గంటల నుండి 12:30 వరకు అభిజిత్ లగ్నంనందు కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించనున్నారు. సాయంకాలం షిరిడీలో చందనోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తామని శిరిడి సాయినాథుడు సజీవంగా ఉన్న సమయంలో హిందూ ముస్లింల సమైక్యత కొరకు శ్రీరామనవమిని ద్వారకామాయిలో నిర్వహించే వారిని ఆ అన్వాయితీని పాటిస్తూ సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో రేపు శ్రీరామనవమి వేడుకలు నిర్వహిస్తున్నామ సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయ సాయికుమార్ తెలిపారు.

## ప్రభాకర్ చౌదరిని కలసిన దేగల కృష్ణమూర్తి



**శింగనమల మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడు ప్రభాకర్ చౌదరిని జాతీయ తెలు గుదేశం పార్టీ ప్రధాన కార్యద ర్శిగా ఎన్నుకున్న సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేస్తున్న ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ సభ్యులు.. దేగల కృష్ణమూర్తి తెలుగుదేశం జిల్లా అధికార ప్రతినిధి, ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ కార్యనిర్వాహక కార్యదర్శి, ప్రతాప్ నాయుడు మాజీ ఎంపీపీ, ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ సభ్యులు, ఇస్మాయి ల్ మాజీ ఎంపీపీ, ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ సభ్యులు పాల్గొన్నారు.

## ఎన్డీఏ కూటమి అభ్యర్థి గుమ్మనూరు జయరాంను గెలిపించండి

### పలు ప్రాంతాల్లో పర్యటించిన గుమ్మనూరు జయరాం తనయుడు గుమ్మనూరు ఈశ్వర్



**గుంతకల్లు రూరల్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణం నందు ఎన్డీఏ కూట మి అభ్యర్థి గుమ్మనూరు జయరాం తన యుడు యువ నాయకుడు గుమ్మనూరు ఈశ్వర్ స్థానిక పట్టణం నందు చిన్ని టీ స్టాల్ గాంధీ చౌక్ సర్కిల్ ఎస్ఎల్వి థియేటర్ తదితర ప్రాంతాల్లో పర్యటించి స్థానికులతో మాటామంతి కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా యువ నాయకుడు గుమ్మనూరు ఈశ్వర్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థి గుమ్మనూరు జయరాంకు ఓటు వేసి ఆయనను గెలిపించాలని స్థానికులను కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన మండల అధికారులు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** త్వరలో జరుగబోవు సాదారణ ఎన్నికలు - 2024 నిర్వహణలో భాగంగా బెలు గుప్ప మండలం లోని 26వ సెక్టార్ లో రామసాగరం లోని ప్రాథమిక పాఠశాలలో పోలింగ్ కేంద్రాలు 195 మరియు 196 అలాగే జీడిపల్లి లోని ప్రాథమిక పాఠశాలలో పోలింగ్ కేంద్రం 199 కేంద్రాలను మండల అధికారులు తనిఖీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో/ ఎంసీసీ మండల స్థాయి అధికారి సుబ్బ రాజు, ఈ ఓ ఆర్ డి మాధవ రెడ్డి, పరిపాలనా అధికారి దామోదరయ్య, హౌసింగ్ ఏఈ రూట్ ఆఫీసర్ శివా రెడ్డి, పంచాయతి కార్యదర్శి శోభన్ బాబు, విలేజ్ రెవెన్యూ అసిస్టెంట్ పాల్గొనడం జరిగినది.

## 300లీటర్ల బెల్లం ఊట ధ్వంసం... ఐదు లీటర్ల నాటు సారా స్వాధీనం



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాల మేరకు బెళుగుప్ప పోలీసులు నాటు సారా తయారీ స్థావరంపై మంగళవారందాడులు నిర్వహించారు. బెళుగుప్ప గ్రామ శివార్లలోని కంపచెట్ల మధ్యన ఏర్పాటు చేసుకున్న నాటు సారా స్థావరంపై ఎస్సై శివ ఆధ్వర్యంలో పోలీసులు దాడులు చేసి 300 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం చేశారు. 5 లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకొని, ఒకరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శివ ,హెడ్ కానిస్టేబుల్ శివశంకర్ నాయక్ పాల్గొన్నారు.

### వ్యవసాయమే మన ప్రాంత జీవనాధారం..

## సాగు నీరిచ్చి ఆదుకుంటాం

### : ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని

### ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులకు సంపూర్ణ మద్దతు తెలిపిన తెలుగు బంజారా సోదరులు



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయం ప్రజావేదిక వద్ద తెలుగు బంజారా సోదరుల ఆత్మీయ సమావేశానికి బంజారా సోదర, సోదరీమణులు వేలాదిగా తరలివచ్చారు. ఆత్మీయ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కళ్యాణదుర్గం తెలుగుదేశం, బీజేపీ జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబుకు బంజారాల సాంప్రదాయ నృత్యంతో, ఘజమాల, తలపాగా పెట్టి ఘన స్వాగతం పలికారు. బంజారా రాష్ట్ర అధ్యక్షులు కేశవ నాయక్, విజయవాడ బహుజన పార్టీ అధ్యక్షులు గురునాథం, ఎస్సీ, ఎస్టీ కమీషన్ సభ్యులు డాక్టర్ కొండారెడ్డి నరహరి ప్రసాద్, సోమ్లా నాయక్ పాల్గొన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబు మాట్లాడుతూ ఎన్నికల్లో ఓటు వేసి గెలిపించండి. మన కళ్యాణదుర్గం ప్రాంతం 80 శాతం వ్యవసాయమే జీవనధారమని నీళ్లు లేక చాలా ఇబ్బందులు పడుతూ అప్పుల పాలవుతున్నారని ఈ ప్రాంతానికి సాగునీరు ఇచ్చి రైతులను ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. 26పథకాలను రద్దు చేసి ఎస్సీ, ఎస్టీల పొట్టకొట్టాడు.. ప్రజలను ఇబ్బంది పెట్టడమే జగన్ నైజం. ఉద్యోగ, ఉపాధి కల్పించకపోవడంతోనే వలసలు వెళ్లారు.. చంద్రబాబు నాయుడు వారందరికీ నీరివ్వడం కోసం బీటీపీ, 114 చెరువులకు నీరిచ్చే పథకానికి భూమి పూజ చేయడం జరిగింది. కానీ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే బీటీపీ కాలువ పనులు ఆపేసాడు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండున్నరెళ్లలో చంద్రబాబు నాయుడు కాళ్ళు పట్టుకునైనా కాలువ పనులు పూర్తి చేస్తా. గ్రామ స్థాయి రోడ్లు గుంతలమయమై ప్రమాధాలకు కారణం అవుతున్నాయి, వాటిని కూడా పూర్తి చేస్తా. బంజారాలు మంచి చదువులు చదివి ఉన్నత హొదాల్లో పనిచేస్తు న్నారు. బంజారా పిల్లలు కూడా చాలా బాగా చదువుకుంటున్నారు. నర్సింగ్ కాలేజ్ ఏర్పాటు చేసి యువతకు మంచి అవకాశాలు కల్పిస్తా. మే 13 ప్రతి ఒక్కరూ ఓటు వేసి మంచి మెజారిటీతో చట్ట సభలకు పంపాలని కోరారు. ఇవన్నీ చేయాలంటే ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుకు ఓటువేసి ఎంపీ, ఎమ్మెల్యేలను గెలిపించి చంద్రబాబు నాయుడిను ముఖ్యమంత్రిని చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, బంజారా సోదర, సోదరీమణులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## చంద్రబాబు తోనే రాష్ట్ర ప్రగతి సాధ్యం...

### ముంటిమడుగు కేశవరెడ్డి

### చెల్లి విజయానికి అక్క ప్రచారం...కిన్నెర శ్రీ, బండారు

**గార్లదిన్నె మేజర్ న్యూస్ :** చంద్రబాబు తోనే రాష్ట్ర ప్రగతి సాధ్యమని సింగనమల దిశభ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి అన్నారు.ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలం కల్లూరు గ్రామ పరిధిలో ని కొండకింద కొట్టలలో శింగనమల నియోజకవర్గం టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి బండారు శ్రావణి శ్రీ గెలుపు కోసం సోదరి బండారు కిన్నెర శ్రీ, ద్విసభ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బాబు సూపర్ 6 పథకాలను ప్రజలకు వివరిస్తు వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను అభ్యర్థిస్తూ మన కాలనీలో సైడ్ కాలువల పరిశుభ్రత వీధిలైట్లు కల్పిస్తామని ప్రజలకు హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బోలె పాండు, చల్లా నాగరాజ, కోటంక జయరాముడు, ఇల్లూరు రామాంజ నేయులు, బాలకృష్ణ వడ్ల రాము సామల మధు టిడిపి,జనసేన, బిజెపి మండల నాయకులు కార్యకర్తలు మహిళలు యువత తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ నవమి వేడుకలకు పటిష్ట బందోబస్తు...

### భక్తిశ్రద్ధలతో కల్యాణ మహొత్సవాన్ని జరుపుకోవాలి

### మండల ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు...

### సర్కిల్ ఇన్స్పెక్టర్ శివరాముడు...



సర్కిల్ ఇన్స్పెక్టర్ శివ రాముడు

**కూడేరు, మేజర్ న్యూస్ :** శ్రీరామ నవమి వేడుకలకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్న ట్లు కూడేరు సర్కిల్ ఇన్స్పెక్టర్ శివరాముడు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో వాడవాడల జరిగే సీతారాముల వివాహ మహొత్సవాన్ని భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని సూచించారు. మండలం పరిధిలోని ప్రధాన దేవాలయాల వద్ద కళ్యాణాన్ని వీక్షించేందుకు, అన్న ప్రసాదా న్ని స్వీకరించేందుకు తోపులాటకు ఇరకాటానికి తావు లేకుండా.. వేసవి అయినందున చలువ పందిళ్ళు వేసి, చల్లటి మంచినీరు అందుబాటులో ఉంచాలని ఆయా దేవాలయాల కమిటీ సభ్యులకు సూచించారు. తమ సిబ్బందితో నిరంతర నిఘా ఉంచామని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పటిష్ట చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ శివరాముడు మండల ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రతి ఓటరు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

### జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు



**పుట్టపర్తి మేజర్ న్యూస్:** శ్రీ సత్య సాయి జిల్లాలో ప్రతి ఒక్క ఓటరు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు పేర్కొన్నారు. సాధారణ ఎన్నికలు 2024 కొరకు ప్రిసి డింగ్ అధికారులు, సహాయ ప్రిసిడింగ్ అధికారులు, ఇతర పోలింగ్ అధికారులకు పోస్టల్ బ్యాలెట్ కొరకు ఫారం 12 దరఖాస్తులు పూర్తి చేసి తేదీ 24, 25 తేదీలలో మీ ఓటు ఉన్న అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారికి అందజేయవల యునని కలెక్టర్ తెలిపారు.

## మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు మీరు వాల్మీకులు కాదా?

### - శెట్టూరు వైసీపీ నాయకులు



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** శెట్టూరు మండలం శెట్టూరు వైసీపీ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పత్రిక సమావేశంలో వాల్మీకి నాయ కులు మాట్లాడుతూ టిడిపి మాజీ మంత్రి కాలువ శ్రీనివాసులుపై తీవ్రంగా విమర్శిస్తూ మాట్లాడారు. మీరు మా రంగయ్య గురించి విమర్శించే ముందు మీరు టిడిపి అధికారంలో ఉన్నప్పుడు ఎప్పుడైనా వాల్మీకుల గురుంచి అసెంబ్లీలో మాట్లాడారా అని అన్నారు. మీరు మా నాయకుడి గురుంచి మాట్లాడే తప్పుడు ఇంతకు మునుపు అధికారంలో ఉన్నప్పుడు మా వాల్మీకులకు ఏమైనా చేసానా అన్నది గుర్తెరిగి మాట్లాడాలన్నారు. మీరు అధికారంలో ఉన్నప్పుడు వాల్మీకుల కు చేసింది ఏముంది చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో శెట్టూరు వాల్మీకి నాయకులు వీరాంజనేయులు, దొడ్ల తిప్పేస్వామి, రామాంజినేయులు, బోయ నాగరాజు, పడసాలి సిద్ధ,బొచ్చుపల్లి నరసింహులు, చంతర్ల పల్లి ఆనంద్, రామాంజినేయులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 125 టెట్రా ప్యాకెట్లు, ద్విచక్ర వాహనం స్వాధీనం

### - ఎస్ఐ గురు ప్రసాద్ రెడ్డి

**డి హీరేహల్, మేజర్ న్యూస్ :** 125 టెట్రా పాకెట్లు కర్ణాటక మద్యం స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని సోమలాపురం చెక్పోస్ట్ వద్ద బొమ్మనహల్ మండలం కొనగాన హల్లి గ్రామానికి చెందిన వన్నూరు స్వామి పక్క రాష్ట్రం నుండి కర్ణాటక మద్యం తరలిస్తున్న సమాచారం తెలుసుకున్న ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి బృందం అతన్ని పట్టుకొని 125 టెట్రా పాకెట్లు ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఎన్నికల సమీపిస్తున్న సమయంలో పక్క రాష్ట్రం నుండి కర్ణాటక మద్యం తరలిస్తున్న వ్యక్తులపై నిఘా ఉంచిన ఎస్ఐ బృందం మద్యం తరలిస్తున్న వ్యక్తిని పట్టుకొని అతనిపై కేసు నమోదు చేసి కర్ణాటక మద్యం స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. గ్రామాలలో అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు చేపడతామని ఆయన హెచ్చరించారు.

# నీళ్లు తీసుకువస్తే పరిశ్రమలు వస్తాయి

## - ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని

**ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులకు సంపూర్ణ మద్దతు తెలిపిన ఉప్పర (సగర) సోదరులు**



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం పట్టణం శ్రీ శ్రీనివాస కళ్యాణమంటపంలో ఉప్పర (సగర) సోదరుల ఆత్మీయ సమావేశానికి ఉప్పర (సగర) సోదర సోదరీమణులు వేలాదిగా తరలివచ్చారు. ఆత్మీయ సమావేశానికి ముఖ్యఅతిథిగా కళ్యాణదుర్గం తెలుగుదేశం, బీజేపీ జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబుకి ఘన స్వాగతం పలికారు.. అనంతపురం ఉప్పర (సగర) జిల్లా అధ్యక్షులు నాగముణి, ఉప్పర సంఘం మాజీ డైరెక్టర్ శ్రీకాంత్, మాజీ సర్పంచ్ శివకుమార్ పాల్గొన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబు మాట్లాడుతూ చాలా వెనుకబడిన ప్రాంతం కావడం, ఇక్కడ వర్షాలు తక్కువ కావడం, ఉన్న బోర్లలో కూడా నీళ్లు తగ్గిపోయాయి. చంద్రబాబు నాయుడు భూమి పూజ చేసిన తరువాత మూడు నెలల్లోనే టీడీపీ ప్రభుత్వంలోనే 20 కిలోమీటర్లు కాలువ తవ్వాంమని, తరువాత ప్రభుత్వం మారడంతో జగన్మోహన్ రెడ్డి రివర్స్ టెండర్లు పేరుతో రాష్ట్రంలో ఇరిగేషన్ ప్రాజెక్టులు అన్ని ఆపేసారు.. అందులో మన బీటీపీ కాలువ కూడా ఒకటి.. మన ప్రాంతంలో కంబదూరు మండలంలో ఇప్పటికే పరిశ్రమల ఏర్పాటుకు భూమి తీసుకున్నారు. అక్కడ కేవలం నీటిని తీసుకు వెళ్లి మౌళిక వసతులు కల్పిస్తే తప్పకుండా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ కానీ, టమోటా ప్రాసెసింగ్ యూనిట్ కానీ, ఇతర పరిశ్రమలు ఏవైనా ఏర్పాటు చేయడానికి వీలుంటుంది కావున చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని ఆయన ముఖ్యమంత్రి కావాలంటే ఎమ్మెల్యే గెలవాలని కావున ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీకి ఓటు వేయాలన్నారు. అలాగే సగర సోదరుల కోరిక మేరకు ప్రభుత్వం ఏర్పడ్డాక భగీరథ విగ్రహాలు ఏర్పాటు చేస్తామని భరోసా ఇచ్చారు. మన కళ్యాణదుర్గం ప్రాంతం 80 శాతం వ్యవసాయమే జీవనధారమని నీళ్లు లేక చాలా ఇబ్బందులు పడుతూ అప్పుల పాలవుతున్నారని ఈ ప్రాంతానికి సాగునీరు ఇచ్చి రైతులను ఆదుకుంటామని భరోసా ఇచ్చారు.. తెలుగుదేశం పార్టీలో మంచి స్థాయి కల్పించేందుకు కృషి చేస్తామని, నర్సింగ్ కాలేజ్ ఏర్పాటు చేసి యువతకు మంచి అవకాశాలు కల్పిస్తామని, మే 13 ప్రతి ఒక్కరూ ఓటు వేసి మంచి మెజారిటీతో చట్ట సభలకు పంపాలని కోరారు. ఇవన్నీ చేయాలంటే ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుకు ఓటువేసి ఎంపీ, ఎమ్మెల్యేలలను గెలిపించి చంద్రబాబు నాయుడి గారిని ముఖ్యమంత్రిని చేసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, ఉప్పర (సగర )సోదర, సోదరీమణులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కాలవ గెలుపునకు కదం తొక్కిన తెలుగు తమ్ముళ్లు

## -కాలవ గెలుపే లక్ష్యంగా పనిచేస్తున్న మండల కన్వీనర్ బృందం



**డి హీరేహల్, మేజర్ న్యూస్ :** రాయదుర్గం తెలుగుదేశం ఎమ్మెల్యే అభ్యర్థి కాల్వ శ్రీనివాసులు గెలుపు కోసం కదం తొక్కిన తెలుగు తమ్ముళ్లు, మండల కన్వీనర్ హనుమంత్ రెడ్డి వారి బృందం కాల్వ శ్రీనివాసులు గెలుపే లక్ష్యంగా మండలంలో విస్తృత ప్రచారం చేపట్టారు. మండల పరిధిలోని మల్లి కేతి గ్రామంలో మండల కన్వీనర్ హనుమంత రెడ్డి ఆ గ్రామంలో ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ప్రసంగిస్తూ రాక్షసి పాలన అంతం చేయాలని, త్వరలో జరగబోయే ఎన్నికల్లో ప్రజల పాలన రావాలని కన్వీనర్ మల్లి కేతి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గత ఐదు సంవత్సరాల నుండి ఆర్భాటాలకే వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం విస్తృత ప్రచారాలకు నిమిత్తమై, అభివృద్ధి శూన్యంగా మారిందన్నారు. గత ఐదు సంవత్సరాల నుండి అమరావతి రైతులను, ఉద్యోగస్తులను, ప్రజలను పట్టిపీడిస్తున్న వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఓడగొట్టడానికి ప్రజలు అందరూ సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు. ప్రజా సంక్షేమాలను తుంగలో తొక్కి ప్రజలకు మేలు చేస్తున్నట్లు ప్రభుత్వం పత్రిక ప్రకటనలు ఆర్భాటాలు చేసుకోవడం విడ్డూరంగుందన్నారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో ప్రజల పార్టీ, బడుగు బలహీన వర్గాల పార్టీ, తెలుగుదేశం పార్టీని రాష్ట్ర ప్రజలు రాయదుర్గం నియోజకవర్గ ప్రజలు తెలుగుదేశం కూటమి అభ్యర్థులను గెలిపించడానికి ముందుకు రావాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రాయదుర్గం నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే ప్రజల కోసం అహర్నిశలు ప్రజల పక్షాన పోరాడి ప్రజా సమస్యలు పరిష్కరించే తెలుగుదేశం అభ్యర్థి కాలువ శ్రీనివాసులు అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. తెలుగుదేశం మేనిఫెస్టో వల్ల విద్యార్థులకు మహిళలకు వృద్ధులకు ప్రజలకు ఉద్యోగస్తులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. ప్రజలందరూ మీ పవిత్రమైన ఓటును తెలుగుదేశం అభ్యర్థి కాలువ శ్రీనివాసులకు వేసి గెలిపించాలని ఆయన మల్లి కేతు గ్రామంలో ప్రజలను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం సీనియర్ నాయకులు కాదులూరు మోహన్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, బసవరాజ్ గౌడ, దొడగట్ట రామాంజనేయులు, మహాబలి, ఓబులాపురం తాయప్ప, మల్లికార్జున గౌడ్, మల్లికార్జున్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జల్లిపల్లిలో అగ్ని ప్రమాదం

▸▸ మొదటి పేజీ తరువాయి

చిన్న కుమార్తె ప్రత్యూష (18) వారికి చేదోడు వాదోడుగా ఉంటుంది. వారంతా కలిసి హోటల్ నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నారు. అందులోనే తమ ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొని తన కుమార్తెలకు వివాహాలు కూడా చేశారు. అయితే వారిని విధి వక్రీకరించింది. మంగళవారం మధ్యాహ్నం గ్యాస్ లీక్ అయి ఒక్కసారిగా పెద్ద ఎత్తున శబ్దంతో భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. దీంతో ఒక్కసారిగా వారు వేసుకున్న చిన్నపాటి కొట్టం కూడా పూర్తిగా చిన్న భిన్నంగా మారింది. అగ్ని కీలలు ఎగిసిపడ్డాయి. ఈ ప్రమాదంలో ప్రత్యూష అక్కడికక్కడే సజీవ దహనం అయింది. ఇదంతా రెప్పపాటు లోనే జరిగిపోయింది. ఒక్కసారిగా మంటలు చెలరేగడం అవి ఉవ్వెత్తున ఎగసడం దీంతో యువతి రక్తపు ముద్దలుగా మారిపోయింది. కనీసం ఆమెను బయటికి తీయలేని పరిస్థితి అక్కడ నెలకొంది. హోటల్ బయట ఉన్న నాగభూషణం ఒక్కసారిగా ముందుకు పరిగెత్తాడు. దీంతో అతను తన ప్రాణాలను రక్షించుకోగలిగాడు. జ్యోతి తీవ్ర గాయాలతో తీవ్ర అవస్థలు పడుతోంది. తీవ్ర గాయాల పాలైన ఆమెను స్థానికులు 108 సహాయంతో అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు. కనీసం వారికి ఏమి జరిగిందో కూడా అర్థం కాని పరిస్థితి నెలకొంది. ఒక్కసారిగా పెద్ద ఎత్తున విస్ఫోటం జరగడంతో అగ్నికి ఆహుత యువతి మృతి చెందింది. ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో గమనించిన స్థానికులు మంటలను ఆర్పేందుకు పెద్ద ఎత్తున చర్యలు చేపట్టారు. అనంతరం అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకుని మంటలను ఆర్పారు.

### జిల్లాలో రోజురోజుకూ పెరుగుతున్న ప్రమాదాలు

జిల్లాలో అగ్ని ప్రమాదాల సంఖ్య రోజు రోజుకు పెరిగిపోతోంది. అనంతనగరంలో భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుని రెండు రోజులు గడవకముందే మరో ప్రమాదం సంభవించింది. ప్రజలను అప్రమత్తం చేయాల్సిన అధికారులు నిర్లక్ష్యం వీడడం లేదు. ఈ ప్రమాదంలో ఓ యువతి తన ప్రాణాలను పోగొట్టుకుంది. ఆ కుటుంబానికి అండగా నిలిచేది ఎవరు అంటూ అక్కడ ఉన్న స్థానికులు ప్రశ్నిస్తున్నారు. వారు హోటల్ నడుపుకుంటూ అందులో వివిధ రకాల వస్తువులను కూడా విక్రయించే వారని స్థానికులు చెబుతున్నారు. ఈ సంఘటనతో అధికారులు తమ మొద్దు నిద్ర వీడు తార లేక శరా మామూలేగా వ్యవహరిస్తారా అనేది వేచి చూద్దాం. అగ్ని ప్రమాదాల నివారణకు సంబంధించి పకడ్బందీ చర్యలను తీసుకోవాల్సిన బాధ్యత ఉన్నతాధికారులదేనని ప్రజలు అంటున్నారు.

# పది సంవత్సరాల పాటు వైసీపీ, టీడీపి పార్టీలు కాలయాపన చేస్తున్నారు

**ఉరవకొండ ఇండియా కూటమి అభ్యర్థి మధుసూధన్ రెడ్డి**



**విడపనకల్లు, మేజర్ న్యూస్ :** రాష్ట్ర విభజన హామీలు సాధించాలంటే అది కేవలం కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం అని, ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉరవకొండ ఇండియా కూటమి అభ్యర్థి మధుసూధన్ రెడ్డి విడపనకల్లు మండలం ఉండబండా మరియు చీకలగుర్కి గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వచించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్ళి కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోను వివరించి హస్తం గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ విభజన హామీలను సాధించడంలో పది సంవత్సరాల పాటు వైసీపీ, టీడీపి పార్టీలు కాలయాపన చేశారని, ప్రత్యేక హెూదా, పోలవరం, రైల్వే జోన్ లాంటి హామీలను సాధించడం లో ప్రాంతీయ పార్టీ విఫలం చెందాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు రెండులక్షల రూపాయలు రుణమాఫీ చేస్తామని తెలిపారు. మహిళలకు బస్సు ఫ్రీ, ప్రతి ఇంటికి 500కే గ్యాస్ సిలిండర్లు పలు పథకాల గురించి వివరించి, తమ అమూల్యమైన ఓటును హస్తం గుర్తుకు ఓటు వేయాలని కోరారు.

# అభివృద్ధి, సంక్షేమ పథకాలు కావాలంటే మరల జగన్‌కు ఓటెయ్యండి



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప గ్రామంలో మండల వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొని బీసీ కాలనీ, ఈశ్వరుని గుడి కాలనీలలో వైఎస్ఆర్సిపి పార్టీ తరపున ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వైసిపి నాయకులు కార్యకర్తలు మంగళవారం ఇంటింటికి వెళ్లి జగనన్న ఇచ్చిన సంక్షేమ పథకాలు గురించి తెలిపి మరల ఇలాంటి సంక్షేమ పథకాలు, అభివృద్ధి కావాలంటే సీఎంగా జగన్మోహన్ రెడ్డిని ఎంపీగా శంకర్ నారాయణ ను ఎమ్మెల్యేగా విశ్వేశ్వర రెడ్డిని గెలిపించాలని కరపత్రాలు ఇచ్చి ఓట్లు అభ్యర్థించారు అనంతరం నాయకులు మాట్లాడుతూ ఇంటింటికి పోయే ఓట్లు అడుగుతుంటే ప్రజలు సంతోషం వ్యక్త పరిచి వైఎస్ఆర్సిపి కి ఓట్లు వేస్తామని తెలపడం జరిగింది నవరత్నాల పథకాలు అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇచ్చిన ప్రభుత్వం వైఎస్ఆర్సిపి అని, పార్టీలకు సంబంధం లేకుండా అర్హత ఉంటే చాలు వారికి సంక్షేమ పథకాలు అందాయని, ఇచ్చిన హామీలను 99% నెరవేర్చమన్నారు. జగన్ చేసిన సంక్షేమ పథకాలే జగన్ ను గెలిపిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో అధ్యక్షులుశివ లింగప్ప, జేసిఎస్ శ్రీనివాసులు, పాతన్న, కర్ణాకర్, పురుషోత్తంరాజు, తిమ్మారెడ్డి, పూల ప్రసాద్, బాబు రెడ్డి, ప్రసాద్ రెడ్డి, పాలతిప్పేస్వామి, గాజుల రాము,సుంక నాయక్, శీనా నాయక్, కిషోర్ నాయక్, భీమన్న, బసవరాజు, ఎస్సీ తిమ్మన్న తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు వాడవాడలా సీతారాముల కళ్యాణం..

▸▸ మొదటి పేజీ తరువాయి



భాగ్యం కలిగించనున్నారు. పాతూరు రామాలయంలో ప్రత్యేక పూజలు కళ్యాణోత్సవం అనంతరం సాయంత్రం ఉత్సాహపరితంగా ఉట్లమాను కార్యక్రమం నిర్వహిస్తున్నారు. అలాగే పాతూరు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో అక్కడ శ్రీరామ భజన జరగనుంది. హౌసింగ్ బోర్డ్ లోని భక్తాంజనేయ స్వామి ఆలయంలో సీతారాముల కళ్యాణం కమనీయంగా నిర్వహించనున్నారు. శ్రీనివాస్ నగర్ లోని రామాలయంలో సీతారాముల కళ్యాణం అనంతరం ప్రసాద వితరణ ఉంటుంది. పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో సీతారాముల దేవాలయంలో జరగనున్న వివాహ కార్యక్రమానికి పోలీస్ ఉన్నతాధికారులు హాజరుకానున్నారు. నాలుగో రోడ్లో యువకుల కోసం పెద్ద స్తంభాన్ని ఏర్పాటు చేసి దానిపై బహుమతి నుంచి పోటీ నిర్వహించనున్నారు. అన్ని దేవాలయాల్లో వివాహ విందు ఏర్పాటు చేశారు. స్వామివారికి ఇష్టమైన పానకం, వడపప్పు ప్రసాద రూపంలో వితరణ గావించనున్నారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఆయా దేవాలయాల కమిటీలు చలువ పందిల్లు, రక్షిత మంచినీరు ఏర్పాటు చేశాయి. ప్రధాన దేవాలయాల వద్ద పోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వహిస్తున్నారు.

# సీసీ రోడ్లు వేసి గ్రామంలో సమస్య పరిష్కరిస్తాం

## ఎన్నికల ప్రచారంలో అమిలినేని కుటుంబం



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** శెట్టూరు మండలం మాకోడికి గ్రామంలో తెలుగుదేశం, బీజేపీ, జనసేన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబు సోదరి రాధామాధవి, కోడలు ఇషిత, కుటుంబ సభ్యులు ఇంటింటికి తిరుగుతూ చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగారు. ఈ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో కనీసం గ్రామాల్లో సీసీ రోడ్లు కూడా వేయలేదని, మరి గ్రామాల అభివృద్ధి ఎలా సాధ్యమవుతుందో అర్థం కావట్లేదు, తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గ్రామాల్లో మౌళిక వసతులతో పాటు సీసీ రోడ్లు నిర్మించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూస్తామని భరోసా ఇచ్చారు. అందుకు ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



## మీకు మంచి జరిగి ఉంటేనే ముఖ్యమంత్రి జగన్‌ను ఆశీర్వదించండి

▸▸ మొదటి పేజీ తరువాయి

కుండా అర్హతే ప్రామాణికంగా ప్రభుత్వ పథకాలందిస్తున్న సంక్షేమ పాలనను గతంలో ఎప్పుడైనా చూసామన్నారు. ఒకవైపు సంక్షేమాన్ని అందిస్తూ మరోవైపు విద్యా వైద్య రంగాలలో నాడు నేడు కార్యక్ర మం ద్వారా విద్యార్థు లకు మెరుగైన వసతులు కల్పిం చడంతోపాటు ఇంగ్లీష్ విద్యను అందించిన ఘనత జగన్మోహన్ రెడ్డికి దక్కుతుంది. అదే విధంగా వైద్యరం గంలో ఆరోగ్యశ్రీ పరిమితి పెంచడంతో పాటు మెడికల్ కాలేజీ లను నిర్మించి నిరుపే దలకు అండగా నిల వడం జరిగింది. అభి వృద్ధి సంక్షేమాన్ని రెండు కళ్ళుగా భావిం చే సీఎం జగన్మోహన్ రెడ్డికి రెండోసారి అధికారం ఇస్తే ఇంత కంటే మెరుగైన పా లనందిస్తారు. గతంలో అబద్ధపు హామీలతో మోసం చేసే అధికారం చేపట్టిన కూటమి సభ్యులకి అవకాశం ఇస్తే రాష్ట్రం అందకా రమ వుతుందన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎస్ మక్బూల్, హిందూపురం పార్లమెంట్ అభ్యర్థి బోయ శాంతమ్మ ను అత్యధిక మెజారిటీ తొ గెలిపించి జగన్మోహన్ రెడ్డి కి కానుకగా ఇవ్వాలని సూచిం చారు. హరీష్ రెడ్డి ఆధ్వర్యంలో అనేక మంది వైయస్సార్ పార్టీలో చేరారు. అనంతరం జడ్పిటిసి దంపతులు ఆవుల బాలకృష్ణ నాయుడు, ఆవుల శ్రీదేవి స్వగృ హంలో ఏర్పాటు చేసిన తేనీటి విందులో మంత్రి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అత్తా చాంద్ బాషా, వజ్ర భాస్కర్ రెడ్డి, పూల శ్రీనివాస్ రెడ్డి, స్థానిక వైఎస్ఆర్సిపి నాయ కులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





## జగన్ కు ఇంటి దారి పట్టిస్తాం

▸▸ మొదటి పేజీ తరువాయి

హిందూపురం పార్లమెంట్ అధ్యక్షునిగా నియమించబడిన కొల్లకుంట అంజనప్ప కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. అధ్యక్షుడిగా నియమితులైన తరువాత తొలిసారి ఆయన రావడంతో మాజీ మంత్రి సునీత, ధర్మవరం ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అంజనప్పకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జరిగిన సమావేశంలో పరిటాల సునీత మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్ కోసం చంద్రబాబు పవన్ కళ్యాణ్ కలిశారని.. అలాగే కేంద్రంలో కూడా సహకారం ఉండాలని బీజేపీతో కలసి పొత్తు పెట్టుకున్నారన్నారు. ఈమూడు పార్టీలకు రాజకీయ ప్రయోజనాల కంటే రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యమన్నారు. అందుకే 2014 కాంబినేషన్ మరోసారి రిపీట్ అయిందన్నారు. 2014కంటే ఈసారి వైసీపీపై తీవ్ర వ్యతిరేకత ఉందని.. అప్పటి కాంగ్రెస్ పాలన కంటే.. ఇప్పటి జగన్ పాలన మరింత అధ్వాన్నంగా ఉందన్నారు. ప్రజలు ఎప్పుడు ఎన్నికలు వస్తాయా అని ఎదురు చూస్తున్నారని సునీత వ్యాఖ్యానించారు. మన విజయం ఖరారైనప్పటికీ జగన్ రెడ్డి అధికార, అంగ బలం ఉపయోగించే అవకాశం ఉందని.. దీనిని ఎదుర్కొనేందుకు మన మూడు పార్టీలు కలసి పని చేయాలన్నారు. ఏదైనా పెద్ద కార్యక్రమాలు జరిగినప్పుడు అందరం కలసి వెళ్దామని.. మిగిలిన సమయాల్లో ఎక్కడికక్కడ వారి ప్రాంతాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని సూచించారు. ఇటు బీజేపీ, జనసేన నాయకులు కూడా అంతా కలిసి కట్టుగా పని చేసి.. రాప్తాడులో టీడీపీని భారీ మెజార్టీతో గెలిపిస్తామన్నారు. ఈ సమావేశంలో జనసేన నియోజకవర్గ ఇంచార్జి సాకే పవన్ కుమార్, 6మండలాల మండల అధ్యక్షులు, జిల్లా కార్యదర్శులు, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి బాలకృష్ణ యాదవ్, ఓబిలేసు, చైతన్య కిషోర్ కాటమయ్య, సీనియర్, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### రాప్తాడు నియోజకవర్గంలో వైసీపీ నుంచి ఆగని వలసలు

రాప్తాడు నియోజకవర్గంలో వైసీపీ నుంచి వలసలు ఏమాత్రం ఆగడం లేదు. తెలుగుదేశం పార్టీలోకి విస్తృతంగా నాయకులు వచ్చి చేరుతున్నారు. తాజాగా ఆత్మకూరు మండలం పంపనూరు తండాకి చెందిన పంచాయతీ వార్డు మెంబర్లు ఆర్.లక్ష్మీదేవి, పి.వెంకటేష్ నాయక్ ఇతర కార్యకర్తలు పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీలోకి చేరారు. అలాగే రాప్తాడు, అనంతపురం రూరల్, చెన్నేకొత్తపల్లి మండలానికి చెందిన పలువురు కీలక నాయకులు వైసీపీ నుంచి టీడీపీలో చేరారు. వీరందరికీ మాజీ మంత్రి సునీత తన క్యాంప్ కార్యాలయంలో కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా నాయకులనుద్దేశించి మాట్లాడుతూ పార్టీలోకి వచ్చిన ప్రతి ఒక్కరికీ సుముచిత స్థానం ఉంటుందన్నారు. కొత్త పాత అన్న తేడా లేకుండా కలసి కట్టుగా పని చేయాలని సూచించారు. ఎవరికి ఏ కష్టం వచ్చినా తాము ఉన్నామని.. పార్టీ విజయం కోసం పని చేయాలన్నారు. పార్టీలోకి చేరిన వారి వివరాలు ఇలా ఉన్నాయి.. రాప్తాడు గ్రామానికి చెందిన తలారి శివ, మాజీ సర్పంచ్ మాన్లకోసే రామాంజనేయులు కుమారుడు మాన్లకోసే కేశవ తోపాటు చెన్నేకొత్తపల్లి మండలం బసంపల్లి గ్రామానికి చెందిన జి.నగేష్, కే.కొండయ్య, జి. చెన్నకేశవులు, ప్యాదిండి గ్రామానికి చెందిన ఓబుళపతి, లక్ష్మీపతి, నారాయణ, కుళ్లాయప్ప, దుర్గప్ప తదితరలు ఉన్నారు. అలాగే పంపనూరు తాండాకి చెందిన ఆర్.లక్ష్మీనారాయణ, ఆర్.ప్రశాంత్ నాయక్, ఆర్.రమేష్ నాయక్, ఆర్. రామకృష్ణ నాయక్, అనంతపురం రూరల్ మండలం కందుకూరు గ్రామానికి చెందిన చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పార్టీలో చేరారు.

## ప్రచారంలో దూసుకెళ్తున్న ఫయాజ్

▸▸ మొదటి పేజీ తరువాయి





ప్రజా సంక్షేమ పాలనకు ప్రజలు అండగా నిలవాల్సిన అవసరం ఉందని ప్రజలకు మంచి చేయాలంటే మరోసారి రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డికి పట్టం కట్టాలని ఆయన పిలుపునిచ్చారు. సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళుగా భావించి రాష్ట్రంలోని అన్ని వర్గాలను కలుపుకొని వారికి సముచిత స్థానాన్ని కల్పించి జగన్మోహన్ రెడ్డి చేస్తున్న అభివృద్ధిని చూసి ఓటు వేయాలని కోరారు. గత ఐదేళ్ల కాలంలో విద్య వైద్యానికి అధిక ప్రాధాన్యత కల్పిస్తూ రాష్ట్ర రూపు రేఖలనే ఆయన మార్చేసారని తెలిపారు. నేడు చూస్తున్న పాఠశాలలు వైద్యశాలలు గతంలో వాటి తీరును ఒక్కసారి పరిశీలించాలని ఆయన తెలిపారు. ఈ ప్రభుత్వంపై ప్రజలకు పూర్తి నమ్మకం ఉందని, రాష్ట్రం అభివృద్ధి సాధించాలన్న రాష్ట్రంలోని ప్రతి విద్యార్థి అత్యున్నత స్థానానికి చేరుకోవాలని వైయస్ జగన్ మోహన్ రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి కావాలని తెలియజేస్తూ కార్యక్రమాన్ని చేపట్టారు. అదేవిధంగా ఆయన చేసిన ప్రతి సంక్షేమ కార్యక్రమంలో మహిళలకు పెద్దపీట వేస్తూ వారి ఆర్థిక పురోభివృద్ధికి ఆయన బాటలు వేశారని తెలిపారు. ముస్లిం మైనార్టీలకు విద్యా ఉద్యోగ రాజకీయ రంగాలలో వైఎస్ఆర్ కుటుంబం ఇప్పటికీ ఎప్పటికీ అండగా ఉండి వారిని అత్యంత శక్తివంతులుగా తీర్చిదిద్దేందుకు వారి బాధ్యత చాలా కీలకమని ప్రజలకు వివరించారు. నేడు మనం చూస్తున్న ప్రతి సంక్షేమ పథకంలో ఆడబిడ్డలకు సముచిత స్థానాన్ని అందించారని వారి అభ్యున్నతికి ఆయన చూపిన మార్గం ఎంతో ఉన్నతమైనదని తెలియజేశారు. రాష్ట్ర భవిష్యత్తును మార్చేందుకు రాష్ట్రంలోని ప్రజలు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వేయించి గెలిపించాలని కోరారు. తాడిపత్రి ప్రాంతం ప్రశాంత వాతావరణంలో ఉండేందుకు ప్రధాన కారణం రాష్ట్ర ముఖ్యమంత్రి అని తెలియజేశారు. ప్రజలలో రాష్ట్ర ముఖ్యమంత్రి కి ప్రత్యేక గుర్తింపు నమ్మకాన్ని కలిగించుకున్నారన్నారు. ఆయన చేసిన ఐదేళ్ల పాలనకు ప్రజలు ఆసక్తిగా మరోసారి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచేందుకు తహతహలాడుతున్నారని ఆయన తెలియజేశారు. రాష్ట్ర భవిష్యత్తు మీ చేతిలోనే ఉందని దీనికి పూర్తి సహకారం అందించాలని పిలుపునిచ్చారు. ప్రజా ప్రభుత్వానికి మరోసారి అవకాశం కల్పించాలని కోరారు. ఆయా ప్రాంతాలలో ఆయనకు బ్రహ్మరథం పట్టారు.

## గెలిచేది మేమే.. అభివృద్ధి చేసేది మేమే!!

▸▸ మొదటి పేజీ తరువాయి



పూల వర్షం కురిపిస్తూ స్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికీ వెళ్తూ బాబు సూపర్-6 పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా దగ్గుపాటి మాట్లాడుతూ రెండేళ్ల క్రితం భారీ వర్షాలతో నడిమి వంక పరిసర ప్రాంతాలన్నీ నీటమునిగి.. సర్వం కోల్పోయా రన్నారు. దీనికి వైసీపీ ప్రభుత్వం సరైన పరిహారం కూడా ఇచ్చిన పాపాన పోలేదన్నారు. ఎన్నికలకు ముందు రక్షణగోడ నిర్మిస్తామని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే.. ఆ తర్వాత ఆమాట మరిచిపోయారన్నారు. ఆయన మాట నిలబెట్టుకుని ఉంటే ఆ పరిస్థితి వచ్చేది కాదన్నారు. అందుకే తాము అధికారంలోకి రాగానే నడిమివంకకు రక్షణగోడ నిర్మించి శాశ్వత పరిష్కారం చూపిస్తామన్నారు. అలాగే కల్వర్టులన్నీ పూర్తి చేస్తామన్నారు. ఇంకా కాలనీల్లో రోడ్లు, డ్రైనేజీ సమస్య కూడా చెప్పారని.. ఇలాంటి చిన్న చిన్న సమస్యలు పరిష్కరించలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందన్నారు. మరోవైపు తాము అధికారంలోకి రాగానే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ తీసుకొస్తామని.. అలాగే డంపింగ్ యార్డు తరలిస్తామన్నారు. చంద్రబా బు సహకారంతో ఔటర్ రింగ్ రోడ్డు కూడా నిర్మించి ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం చూపిస్తామన్నారు. అలాగే ఈ ప్రాంతానికి ఎస్ఈజెలు తీసుకొచ్చి.. పరిశ్రమలు ఏర్పాటు చేసి యువకులు, మహిళలకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యంగా తన పై అభిమానం చాటుకున్న వడ్డెర్లను మర్చిపోనని.. నా కుటుంబ సభ్యులుగా భావిస్తానని దగ్గుపాటి చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ స్వరూప, అర్బన్ బ్యాంక్ చైర్మన్ జె.ఎల్, మురళీధర్, రాష్ట్ర కార్యదర్శి బుగ్గయ్య చౌదరి, తెలుగు మహిళా రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజస్విని, తెలుగు యువత ఉపాధ్యక్షుడు దలవాయి వెంకటేష్, మాజీ కార్పొరేటర్లు బంగారక్క, సరళ, వడ్డే భవాని, బల్లా పల్లవి, రాజారావు, సరోజమ్మ, కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ రాయల్ మురళి, తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, మాజీ నగర్ అధ్యక్షుడు కృష్ణ కుమార్, టిఎన్టియుసి జిల్లా అధ్యక్షుడు పోతుల లక్ష్మీ నరసింహులు, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి లక్ష్మీనరసింహ, దేరంగుల వెంకటాద్రి, సీనియర్ నాయకుడు మణికంఠ బాబు, వార్డు నాయకులు అంగన్ వాడి పార్లమెంట్ దళవాయి రమాదేవి టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అభివృద్ధి గురించి ఆలోచించండి

### సైకిల్ గుర్తుకు ఓటు వేయండి : జెసి అస్మిత్ రెడ్డి



**తాడిపత్రి మేజర్ న్యూస్ :** అభివృద్ధిని ఆలోచించండి సైకిల్ గుర్తుకు ఓటు వేయండి అంటూ తెలుగుదేశం పార్టీ ఉమ్మడి కూటమి అభ్యర్థి జేసీ అస్మిత్ రెడ్డి పట్టణంలోని జయనగర్ కాలనీ, బిందెల కాలనీలో మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు, బిజెపి నాయకులతో కలిసి ఆయన వార్డ్ లో పర్యటిస్తూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అలాగే ఎన్నో ఏళ్లు కష్టపడి పట్టణ అభివృద్ధి సాధించి ఎన్నో అవార్డులతో ప్రపంచంలోనే నెంబర్ వన్ స్థానం గతంలో సాధించమన్నారు. అలాంటిది ప్రస్తుతం నియోజకవర్గ వ్యాప్తంగా ఎక్కడ చూసినా అభివృద్ధి నిర్వీరమైందన్నారు. వైసీపీ ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి పూర్తిస్థాయిలో విఫలమైందన్నారు. తిరిగి అభివృద్ధి సాధించడానికి రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి తెలుగుదేశం పార్టీని గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, బిజెపి నాయకులు, జెసి అభిమానులు, జనసేన నాయకులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యంపై పోలీసుల ఉక్కుపాదం

- నాటు సారా తయారీ స్థావరాలపై సంయుక్త దాడులు
- **600 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం... 2 కేసుల నమోదు**



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : ఎన్నికల వేళ... కర్నాటక, ఆంధ్ర పోలీసులు సమన్వయంతో జాయింట్ ఆపరేషన్ నిర్వహించి అక్రమ మద్యంపై ఉక్కుపాదం మోపారు. కర్నాటక రాష్ట్రం బళ్లారి ఎక్సైజ్ పోలీసులు... జిల్లాలోని ఉరవకొండ సెబ్ పోలీసులు విడపనకల్లు సమీపంలోని కొండ ప్రాంతంలో సంయుక్త దాడులు నిర్వహించారు. జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాల మేరకు నిన్న రాత్రి కొండ ప్రాంతంలో కలియ తిరిగి నాటు సారా స్థావరాలను గుర్తించి 600 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం చేశారు. 2 కేసులు కూడా నమోదు చేశారు. ఈ జాయింట్ ఆపరేషన్ లో ఉరవకొండ సెబ్ సి.ఐ కిశోర్ కుమార్, ఎస్సై ప్రవీణ్ నాయక్ %డ% సిబ్బంది... బళ్లారి రేంజ్ -1 ఎక్సైజ్ సి.ఐ ప్రేమ, ఎస్సై దాదాపీర్ ... బళ్లారి రేంజ్ - 2 ఎక్సైజ్ సి.ఐ గుండప్ప హక్కీ, ఎస్సైలు రంగస్వామి, ఆనందమూర్తి... బళ్లారి డి.సి టీం ఎక్సైజ్ సి.ఐ దిలీప్ సింగ్ , సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రసన్నాయపల్లి, రాప్తాడులలో కేంద్ర సాయుధ బలగాల ఫ్లాగ్ మార్చ్



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాల మేరకు ఈరోజు రాప్తాడు యు.పి.ఎస్ సి.ఐ మునిస్వామి ఆధ్వర్యంలో క్రిటికల్ గ్రామాలైన ప్రసన్నాయపల్లి, రాప్తాడులో కేంద్ర సాయుధ బలగాలచే ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ రెండు గ్రామాల లోను ప్రధాన రహదారులు, కాలనీల గుండా కవాతు కొనసాగింది. ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకునేలా ప్రజల్లో భరోసా కల్పించారు. స్థానిక పోలీసులతో పాటు బి.ఎస్.ఎఫ్ బలగాలు ఫ్లాగ్ మార్చ్ లో పాల్గొన్నాయి.

## దళితులపై శిరోముండనం కేసులో నిందితులకు శిక్ష విధించడం హర్షనీయం



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: దళితులపై శిరోముండనం కేసులో నిందితులకు కోర్టు శిక్ష విధించడం హర్షనీయమని బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా నాయకులు మిట్ట రాజా మంగళవారం ఒక ప్రకటనల హర్షం వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ శిరో ముండనం కేసులో వైసిపి ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు సహా 10 మంది నిందితులకు విశాఖ కోర్టు జైలు శిక్ష విధించిందని తెలిపారు. తోట త్రిమూర్తులుకి జైలు శిక్ష పడటం వల్ల యావత్ దళిత జాతి నాయకులు భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారనీ తెలిపారు. న్యాయ స్థానం పై నమ్మకం కుదరటమే కాదు భారత న్యాయ స్థానంపై అపూర్వ గౌరవం పెరిగిందని బిజెపి ఎస్సీమోర్చా నాయకులు తెలిపారు.

## బసిరెడ్డిని ఆప్యాయతగా పలకరించిన మంత్రి పెద్దిరెడ్డి

నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల వైఎస్సార్సీపి నాయకులు, జెడ్పిటిసి భర్త బసిరెడ్డి విశ్వనాథ రెడ్డిని కదిరి పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మండల కేంద్రంలో బసిరెడ్డి బాగున్నావా ఆప్యాయతగా పలక రించారు. కదిరి కి విచ్చేసిన మంత్రి పెద్దిరెడ్డికి కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి మగ్బుల్ నేతృత్వంలో స్వాగతం పలికారు. జట్పిటీసీ బసిరెడ్డి విశ్వనాథ్ రెడ్డి పుష్పగుచ్చం అందించి మర్యాద పూర్వకంగా కలిశారు. మండలంలో రాజకీయ పరిస్థితులపై అరా తీశారు.పార్టీ నమ్ముకొనీ విజయం కొరకు కష్టపడుతున్న వారికి రాబోవు రోజు ల్లో మంచి భవిష్యత్ ఉంటుందని, అభ్యర్థి విజయంకి కృషి చేయాలని తెలిపారు. రాష్ట్ర పాల ఏకిల డైరక్టర్ దశరథ నాయు డు, అగ్రో కమిటీ చైర్మన్ తాటిచెర్ల ముస్తఫ, మైనార్టీ నాయకులు నవాజ్ ఖాన్, జే.సి.యస్ కన్వీనర్ సమీవుల్లా తో పాటు పలువురు మండల నాయ కులు, కార్యకర్తలు ఉన్నారు.



## నామినేషన్ల ప్రక్రియకు అన్ని ఏర్పాట్లు చేయాలి : కలెక్టర్ అరుణ బాబు



పుట్టపర్తి మేజర్ న్యూస్ : సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల ప్రక్రియకు అన్ని ఏర్పాట్లను సంసిద్ధం చేయాలని జిల్లా ఎన్నికల అధికారి అరుణ్ బాబు అన్ని నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని విభాగాల నోడల్ అధికారులతో సాధారణ ఎన్నికల సన్నద్ధతపై అన్ని నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారు (ఆర్వో)లు, ఈ ఆర్వోలతో జిల్లా ఎన్నికల అధికారి అరుణ్ బాబు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కొండయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అరుణ బాబు మాట్లాడుతూ ఈ నెల 18న సార్వత్రిక ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానున్న నేపథ్యంలో అదే రోజు నుండి అభ్యర్థుల నామినేషన్ దాఖల ప్రక్రియ ప్రారంభం కానుండడంతో అన్ని నియోజకవర్గాల ఆర్వోలు అందుకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసుకోవాలన్నారు. నామినేషన్ దాఖలు చేయడానికి అభ్యర్థితో పాటుగా మరో నలుగురు మొత్తం ఐదు మంది రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి రావచ్చు అని, డి.ఎస్.పికి తక్కువ ర్యాంకు కానీ అధికారిని నోడల్ ఆఫీసర్గా నియమించాలన్నారు. రెండో విడత పిఓలుకు ఏపీవోలుకు మే నెల నాలుగో ఐదు తేదీలలో ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మే నెల 7, 8 తేదీలలో ఓపిఓలకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ కోసం నమోదు చేసుకున్న వారందరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ కు సంబంధించి ఫెసిలిటేషన్ సెంటర్ ధర్మవరంలో ఏర్పాటు చేయాలని ధర్మవరం ఆర్వో ను ఆదేశించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఆయా నియోజకవర్గాలు రిటర్నింగ్ అధికారులు పాల్గొన్నారు. హిందూపురం నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి మరియు జిల్లా సంయుక్త కలెక్టర్ అభిషేక్ కుమార్, పెనుగొండ సబ్ కలెక్టర్ అపూర్వ భరత్, కదిరి ఆర్డీవో వంశీకృష్ణ, మడకశిర నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి గౌరీ శంకర్, పుట్టపర్తి ఆర్డీవో భాగ్య రేఖ, జిల్లాలోని సార్వత్రిక ఎన్నికలకు సంబంధించిన నోడల్ అధికారులు పాల్గొన్నారు.

## మండలంలో వైసిపికి భారీ షాక్

- మంత్రి పల్లె సమక్షంలో చేరికలు



నల్లమాడ, మేజర్ న్యూస్ : నల్లమాడ పంచాయితీ మాజీ సర్పంచ్ మంజు నాథ రెడ్డితో పాటు 100 కుటుంబాలు మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం వైసీపీని వీడి తెలుగు దేశం పార్టీలో చేరారు. నియంతృత్వ పాల నకు చరమగీతం పాడటానికి ప్రజలం దరూ ఏకమవుతు న్నారన్న మాజీ మంత్రి పల్లె ఈ కార్యక్రమంలో పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు ప్రకటించిన సూపర్ హామీలైన ఆకర్షితులై వందలాది వేలాది కుటుంబాలు తెలియజేసిన పార్టీలు చేయడం అవుతుందన్నారు. ఈ పథకాల వల్ల ప్రతి కుటుంబం ఆర్థికంగా ఉన్నత స్థితికి వస్తుందని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు పరిపాలనలో రాష్ట్ర అగ్రస్థానంలో అభివృద్ధిలో స్థానంలో ఉంటుందని మాట్లాడారు. ఈ కార్య క్రమంలో తెలుగుదేశం పార్టీలోకి చేరినటు వంటి వైఎస్ఆర్సిపి నాయకులకు తెలుగు దేశం పార్టీ కండువాలు పప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్య క్రమంలో మండల కన్వీనర్ మైలే శంకర్, ఎక్స్ ఎంపీపీ బ్రహ్మ నందరెడ్డి, డాక్టర్ బుట్టి నాగభూషణ నాయుడు, దొన్నికోట కేశవరెడ్డి, సలాం ఖాన్, వెంకటరమణ అప్ప నాయుడు, రమణారెడ్డి, మహేశ్వర్రెడ్డి, పుట్ల రవీంద్ర, చెన్నారెడ్డి, పటాన్ బాబావలి, కులశేఖర్ నాయుడు, శివప్రసాద్ రెడ్డి, వెంకటరమప్ప నాయుడు , కుటాలపల్లి మంజునాథ రెడ్డి, దుద్దుకుంట హనుమంత్ రెడ్డి, వి ఈశ్వరయ్య,ఎం సోమశేఖర్ ,కిష్టప్ప రామచంద్ర, అశ్వక్ ఖాన్, ప్రభాకర్ రెడ్డి, అబ్బాస్ ఖాన్, మట్ర రాజశేఖర్, నరసింహులు, సుధాకర్ రెడ్డి, కేశవ, శ్రీనివాసులు. విశ్వనాథ్, అంజిబాబు, నరసిం హులు, కేశవరెడ్డి, ఎస్. జై పెద్ద నరసింహులు, చిన్న నరసింహులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు వినియోగంపై సంతకాల ప్రచారం

- భారీ ఫ్లెక్సీపై సంతకం చేసిన కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి వినోద్ కుమార్.వి

**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** స్వీప్ యాక్టివిటీలలో భాగంగా అనంతపురం కలెక్టరేట్లో మంగళవారం ఓటు హక్కు వినియోగంపై సంతకా ల ప్రచారం ప్రారంభించారు. భారీ ఫ్లెక్సీపై జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్ కుమార్.వి (ఐఏఎస్) ముందుగా సంతకం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ , జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలన్నారు. నేను భారతదేశపు ఓటరునైనందుకు గర్విస్తున్నాను , లోక్ సభ మరియు ఆంధ్రప్రదేశ్ శాసనసభ సాధారణ ఎన్నికలలో ఎలాంటి బెదిరింపులు , ప్రలోభాలకు గురికాకుండా ఓటు వేస్తానని ప్రతిజ్ఞ చేస్తున్నాను అంటూ ప్రతి ఒక్కరూ సంతకల సేకరణ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. అనంతరం జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్, జిల్లా పరిషత్ సీఈవో వైఖోమ్ నిదియా దేవి, నగర పాలక సంస్థ కమిషనర్ మేఘ స్వరూప్, తదితరులు సంతకాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారులు జి.వెంకటేష్, రాణిసుస్మిత, కరుణకుమారి, వి.శ్రీనివాసులు రెడ్డి, వసంతబాబు, రాంభూపాల్ రెడ్డి, వెన్నెల శ్రీను, డీఆర్డీఏ పిడి నరసింహారెడ్డి, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




## 30 కుటుంబాలు వైసీపీలో చేరిక

- పెద్దవడుగూరు మండలంలో వైసీపీ జెండా ఎగురవేస్తాం - వైసిపి నాయకులు

తాడిపత్రి మేజర్ న్యూస్: పెద్దవడుగూరు మండల పరిధిలోని జి వెంకటం పల్లి గ్రామానికి చెందిన నాగిరెడ్డి, వంశీ క్రిష్ణాంజన్ రెడ్డి, వడ్డే రంగస్వామి, గాలి కిషోర్, రంగనాయకులు తో పాటు 25 కుటుంబాలు టీడీపీ వీడి మంగళవారం ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి సమక్షంలో వైఎస్ఆర్ సీపీ పార్టీ లోకి చేరారు. ఈ సంధర్భంగా కేతిరెడ్డి పెద్దారెడ్డి వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలోకి చేరిన అనంతరం వారు మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి చేపడుతున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులమై వైఎస్సార్సీపీ పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు. వైసీపీ గెలుపే లక్ష్యంగా మరోసారి జగనన్న ముఖ్యమంత్రిగా చేసుకోవడానికి రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాను గుర్తు ఓటు వేసి వేయించి, ఎమ్మెల్యే పెద్దారెడ్డి ని మరోసారి అధిక మెజారిటీతో గెలిపించుకుంటామని పెద్దవడుగూరు మం డలంలో వైసీపీ జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు.



# ప్రజా సంక్షేమం చంద్రబాబుతోనే సాధ్యం





**గోరంట్ల, మేజర్ న్యూస్ :** ప్రజా సంక్షేమం చంద్రబాబునాయుడుతోనే సాధ్యమని హిందూపురం పార్లమెంట్ తెలుగుదేశం అభ్యర్థి బికే పార్తసారథి, పెనుకొండ నియోజకవర్గ తెలుగుదేశం అసెంబ్లీ అభ్యర్థి సవితమ్మలు అన్నారు. వారు ఇరువురు మండల ప్రధాన కార్యదర్శి అశ్వర్థరెడ్డి, సర్పంచ్ సువర్ణమ్మల ఆధ్వర్యంలో గోరేవాండ్లపల్లి, జక్కసముద్రం, మలసముద్రం, బూదిలివాండ్లపల్లి జరిగిన బాబూ ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ విచ్చేసి ఇంటింటి కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాకంటక పాలనను అంతమొందించి ప్రజా సంక్షేమం అందించడం చంద్రబాబునాయుడుతోనే సాధ్యమని అందుకు ప్రజలు ఈ రాష్టానికి చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రిని చేయడానికి సిద్దంగా ఉన్నారన్నారు. ఒక్క చాన్స్ అని అధికారంలోకి వచ్చిన జగన్మోహన్‌రెడ్డి ఈ రాష్ట్రాన్ని అథంపతాళానికి నెట్టడం జరిగిందని వారు విమర్శించారు. ఈ రాష్ట్రం అన్ని రంగాలలోను అభివృద్ధి సాధించాలంటే నిగ్గత కలిగిన ప్రజలు చంద్రబాబునాయుడుకు ఓటు వేసి గెలిపించి రాష్ట్రాన్ని కాపాడుకుందామని వారు పిలుపునిచ్చారు. చంద్రబాబు నాయుడు అధికారంలోకి రాగానే సూపర్‌సిక్స్ పతకాల ద్వారా రాష్ట్ర ప్రజలను అన్ని రకాలుగా ఆదుకోవడంతో పాటు నిరుద్యోగ యువతకు 20లక్షల ఉద్యోగాలను కల్పించడం జరుగుతుందని, రైతులకు వ్యవసాయ పనిముట్లతో పాటు పెట్టుబడి సాయాలు కూడా అందజేయడం జరుగుతుందన్నారు. త్వరలో జరుగనున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు బేసి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులకు గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి దేవా నరసింహప్ప, అసెంబ్లీ కన్వీనర్ సోమశేఖర్, మాజీ సింగల్ విండో అధ్యక్షుడు ఉత్తమ్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి యువశేఖర్, సర్పంచ్ నరసింహామూర్తి, మాజీ సర్పంచులు నిడుమామిడి, నరేశ్, తిరుపాల్, నిమ్మల చంద్రశేఖర్, బాలకృష్ణ నాయుడు, బొబ్బిల్లి రామ్మోహన్, లక్ష్మీపతి, శీనప్పల రవి, రంగయ్య, నాగభూషణం, నరసింహప్ప, నరసారాం ప్రభాకర్, గంగిరెడ్డి, రామాంజినేయరెడ్డి, గంగిరెడ్డి, కన్నారెడ్డితో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బదిలీ అయిన న్యాయమూర్తికి ఘన సన్మానం

**పెనుకొండ, మేజర్ న్యూస్ :** పెనుకొండ పట్టణమునందు సీనియర్ సివిల్ జడ్జ్ గా పని చేస్తున్నటువంటి శంకర్రావు ఇటీవల అనంతపురంకు బదిలీ అయిన సందర్భంగా మంగళవారం కోర్టు ప్రాంగణము నందు న్యాయవాదులు ఆయనకు ఘనంగా సత్కారం చేసి అభినందనలు తెలుపుతూ న్యాయవాదులు న్యాయమూర్తి శంకరా రావు గురించి విషయాలను తెలియజేశారు. ఆయన రెండు సంవత్సరాల ఎనిమిది నెలల కాలం పాటు పెనుకొండ పట్టణమునందు పనిచేశారని న్యాయవాదులకు కోర్టుకు మద్య మంచి సంబందాలు కొనసాగిస్తూ ఎటువంటి ఒత్తిడిలకు లోను కాకుండా న్యాయాన్ని అందిస్తూ మంచి న్యాయమూర్తి సేవలు అందించి నందుకు మాకు ఎంతో అనుభవం వచ్చిందని ఆయన అనుభవాన్ని న్యాయవాదులు పంచుకున్నారు. జడ్జి శంకర్రావు మాట్లాడుతూ నాకు పెనుకొండ ఎన్నో తీపి జ్ఞాపకాలను మిగిల్చిందని అందరి సహకారంతో ఉద్యోగాన్ని విజయవంతంగా పూర్తి చేశానని ఆయన అందరికీ కృతజ్ఞతలు తెలియజేసారు ఈ



కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి న్యాయమూర్తి ముజిబ్ పసపుల సయ్యద్, రాష్ట్ర లీగల్ సెల్ జాయింట్ సెక్రెటరీ నాగరాజు బార్ సోసియేషన్ అధ్యక్షులు వాల్మీకి శ్రీనివాసులు నాగిరెడ్డి, హరి, జావేద్, గంగి నాయక్, సాయి ప్రేమ, ఏ పీ పి నగేష్, కోర్టు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## పొత్తు ధర్మాన్ని పాటిస్తాం..

## మీ విజయానికి కృషి చేస్తాం : బీజేపీ



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** పొత్తు ధర్మాన్ని పాటించి మీ విజయానికి కృషి చేస్తామని బిజెపి నాయకులు అన్నారు. వారు తెలుగుదేశం కార్యాలయంలో పెనుకొండ నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి సవితమ్మను మర్యాదపూర్వకంగా కలిశారు. త్వరలో జరుగనున్న సార్వత్రిక ఎన్నికల కోసం తెలుగుదేశం, బిజేపి, జనసేన పార్టీలు పొత్తు పెట్టుకోవడం జరిగింది. దీనిలో భాగంగానే పెనుకొండ నియోజకవర్గాన్ని తెలుగుదేశం పార్టీకి కేటాయించగా అభ్యర్థిగా సవితమ్మను ఎంపిక చేశారు. సత్యసాయి జిల్లా బిజేపి అధ్యక్షులు జిఎం శేఖర్ ఆదేశానుసారం సవితమ్మను కలిసి నేటి నుండి ఈ ప్రచారంలో పాల్గొని మీ విజయానికి పాటుపడుతామని మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ బొట్టు శ్రీనివాసులు, మండల అధ్యక్షులు తోటా ఈశ్వర్‌రెడ్డి, కిసాన్ మోర్చ కార్యదర్శి శంకర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి ముంతాజ్, జిల్లా మహిళా మోర్చ ఉపాధ్యాక్షురాలు లక్ష్మిదేవి, జిల్లా కార్యవర్గ సభ్యులు నరసింహులు, షబ్బీర్, గంగాధర్, శంకర్, జిల్లా కార్యదర్శి హరీశ్, వెంకటాచలం, మండల ఉపాధ్యాక్షులు నరేశ్, లక్ష్మినరసు, అశోక్, ఆంజనేయులు, చంద్ర, నాగరాజు, రామాంజినమ్మ, రామలక్ష్మి, అరుణ్, తదితరులు పాల్గొన్నారు.

## టిడిపితోనే యువతకు ఉపాధి సాధ్యం

**పరిగి, మేజర్ న్యూస్ :** పరిగి మండలంలో టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ ఎంపీ అభ్యర్థి బీకే పార్థసారథి మద్దతుగా పరిగి మండలంలోని ఎర్రగుంట, శాసనకోట, బాలరెడ్డి పల్లి గ్రామాలలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలనా అంతం అందించ డానికి రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. యువతకు జాబ్ క్యాలెండర్ పేరుతో నిండా మోసం చేశారన్నారు. రాష్ట్రంలో జగన్ పాలనతో 20 ఏళ్లు వెనక్కు వెళ్లిందని, చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే మళ్లీ అభివృద్ధి సాధ్యమన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, ముస్లింలకు కూడా ఎన్నో హామీలిచ్చి చివరికి మొండి చేయి చూపారని, జగన్ అరాచకాలు అన్నీ ఇన్నీ కావన్నారు. ప్రభుత్వ ఆస్తులను తా కట్టుపెట్టి రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారని మండిపడ్డారు. జగన్రెడ్డి తన నిరంకుశ వైఖరికి భారీ మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. మే 13న రాష్ట్ర ప్రజలు కూటమి ప్రభుత్వాన్ని ఎన్నుకోబోతున్నారని నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పరిగి మండల తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.



## ఆసరా బటన్ నొక్కి రెండున్నర నెలలు

**-సంఘాల ఖాతాలో ఇప్పటికి జమ కాని సొమ్ము...?**

**-ప్రతి సంఘానికి ఆసరా సొమ్ము జమ అవుతుంది... ఏపిఎం ఓబులేసు**



**రామగిరి మేజర్ న్యూస్:** ఆసరా సొమ్ము కోసం మహిళలు బ్యాంకుల చుట్టూ ప్రదక్షిణ చేస్తున్నారు ఆసరా బటన్ నొక్కి రెండు నెలలు గడిచిన ఇంకా కొన్ని సంఘాల ఖాతాలో సొమ్ము జమ కాలేదు అని మహిళా సంఘాలు ఆరోపించాయి. మంగళవారం మండల కేంద్రంలో ఉన్న వెలుగు కార్యాలయానికి కొన్ని సంఘాల సభ్యులు వెళ్లి సిబ్బందిని అడగగా కొంతమందికి జమ అయిందని అదేవిధంగా ప్రతి సంఘానికి ఆసరా సొమ్ము జమవుతుందని వారు తెలిపారు. చరవాణిలో ఏపీఎం ఓబులేసును వివరణ కోరగా ఇప్పటికే చాలా సంఘాలకు ఆసరా సొమ్ము జమ అయిందని వారు బ్యాంకులకు వెళ్లి చెక్ చేసుకోవాలని అదేవిధంగా మిగిలిన సంఘాల మహిళలకు కూడా త్వరలో ఆసరా సొమ్ము జమ అవుతుందని ఆయన వివరించారు. సంఘం సభ్యులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని సొమ్ము జమ అవుతుందని ఆయన వివరించారు.

## ఉత్సాహంగా సాగుతున్న భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం



**రామగిరి మేజర్ న్యూస్:** మాజీ మంత్రి పరిటాల సునీత ఆదేశాల మేరకు రామగిరి మండలం పేరూరు పంచాయతీ దుబ్బార్లపల్లి గ్రామంలో మంగళవారం బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భవిష్యత్తుకు గ్యారెంటీ సూపర్ సిక్స్ పథకాల గూర్చి ప్రతి ఇంటింటికి వెళ్లి వివరించడం జరిగింది. అలాగే ప్రజలు యొక్క సమస్యలు తెలుసుకుని అధికారం వచ్చిన వెంటనే సమస్యలను పరిష్కరిస్తామని వారికి హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల కన్వీనర్ సుధాకర్ ప్రధాన కార్యదర్శి మారుతి ప్రసాద్ సీనియర్ నాయకులు రామ్మూర్తి నాయుడు మాజీ ఎంపీపీ పరందామయాదవ్ తెలుగు యువత అధ్యక్షుడు రైతు సంఘం అధ్యక్షుడు అప్పులప్ప మండల ఉపాధ్యక్షుడు ఆంజనేయులు గ్రామ కమిటీ అధ్యక్షులు సుబ్బు బడగొర్ల నాగరాజు యూనిట్ ఇంచార్జ్ వెంకటేష్ బూత్ కన్వీనర్ ఓబుళపతి బీసీ సెల్ కార్యదర్శి చిత్తరంజన్ ముత్యాలు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొనడం జరిగింది.

## ఎన్డీఏ కూటమిని గెలిపించి అభివృద్ధికి పాటుపడదాం

**-ఇంటింటా ప్రచారంలో మాజీ జడ్పిటిసి మేకల రామాంజి**



**ధర్మవరం మేజర్ న్యూస్** రాష్ట్రంలో ఎన్ డి ఏ కూటమి అభ్యర్థులను గెలిపించి రాష్ట్ర అభివృద్ధికి తమ వంతు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని మాజీ జడ్పిటిసి మేకల రామాంజనేయులు ఓటర్లకు పిలుపు నిచ్చారు. మంగళవారం మండలంలోని వివిధ గ్రామాలలో ఎన్ డి ఏ ఉమ్మడి అసెంబ్లీ బిజెపి అభ్యర్థి సత్య కమార్ యాదవ్ కమలం గుర్తుకు టిడిపి హిందూపురం ఎంపీ అభ్యర్థి బీకే పార్థసారథి సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే మహిళలకు న్యాయం జరుగుతుందన్నారు. సూపర్ సిక్స్ పథకాలు గురించి మహిళలకు వివరించడం జరిగిం దన్నారు. ఈ కార్యక్రమంలో భాస్కర్ నాయుడు చిన్నూర్ విజయ్, శ్రీనివాసరాజు, జంగం నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## కురుబల ఆత్మీయ సమావేశానికి తరలి రండి



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** 2024 ఏప్రిల్ 17న బుధవారం సాయంత్రం రెండు గంటలకు పెనుకొండ లోని టిడిపి కార్యాలయం సమీపంలో పెనుగొండ నియోజకవర్గం కురుబల ఆత్మీయ సమావేశంను పెనుగొండ నియోజకవర్గం కురుబ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని, పెనుకొండ నియోజకవర్గంలోని కురుబ కుల బాంధవులు, యువకులు, నాయకులు, మహిళలు వేలాదిగా తరలివచ్చి కురుబల ఆత్మీయ సమావేశాన్ని జయప్రదం చేయాల్సిందిగా కురుబ సంఘం నాయకులు కోరారు. ఈ సమావేశంలో ఉమ్మడి హిందూపురం పార్లమెంట్ అభ్యర్థి బి.కె పార్థసారథి, ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మను, కురువ సంఘం ఆధ్వర్యంలో అభినందించి వారి ఘనవిజయానికి తోడ్పాటు అందించాలని కోరుతున్నామన్నారు. ఈ సమావేశంలో పెనుకొండ కురుబ సంఘం నాయకులు రాంపురం సర్పంచ్ శ్రీనివాసులు, వెంకటరాముడు, రవికుమార్, రామాంజనేయులు, వీర చిన్న, ముత్యాలప్ప, ఆదినారాయణ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా వుండండి : ఎఫ్ఎస్ఓ



మడకశిర మేజర్ న్యూస్ : అగ్ని ప్రమాదాలు సంభవించి నప్పుడు అప్రమత్తంగావుండి విపత్తుల శాఖా అధికారుల సూచించిన పద్దతులను వినియోగదారులు పాటించ గలిగితే ప్రాణ, ఆస్థి నష్టాన్ని దాదాపుగా అరికట్టే అవకా శాలు మెండుగా ఉంటాయని ఎఫ్ ఎస్ ఓ విజయ్ కుమార్ పేర్కొన్నారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా మంగళవారం పట్టణంలోని మారుతి నగర్ లోఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు స్పందన, అగ్ని మాపక శాఖ అగ్ని ప్రమాదాల భద్రతపై అవగాహన, గ్యాస్ లీక్ అయిన సందర్బంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, ప్రమాదం సంభవించిన సందర్బంలో తీసుకోవాల్సిన మెళుకువలపై ముఖ్యంగా మహిళలకు ప్రదర్శన ద్వారా చూపించారు. అగ్ని ప్రమాదా లు జరగకుండా ప్రజలు తీసు కోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించడంలో భాగంగా కరపత్రాలను పంపి ణీ చేశారు. ఈ సందర్బంగా ఎఫ్ఎస్ఓ విజయకుమార్ మాట్లాడుతు అగ్ని ప్రమాదా లు ఎక్కడైనా జరుగుతున్న ట్టు తమ దృష్టికి వచ్చిన, లేదా సమాచారం అందించ డం కోసం విధిగా అత్యవసర సేవల కోసం 101 కు ఫోన్ చేసి విలువ కట్టలేని ప్రాణాల ను, ఆస్థి నష్టం వాటిల్లకుండా తోటి వారికి సహాయం చేయాలని ఆయన పిలుపి చ్చారు.అవగాహన సదస్సు లో ఎల్ ఎఫ్ తిరుపాల్, శ్రీకాంత్ ,డి ఓ పి గాంధీ , ఎఫ్ఎం గంగాధర్, రవి, రాజేష్ , మంజుల, హెచ్ఎం ఎస్ జగదీష్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థినికి ఆర్థిక సాయం



కదిరి, మేజర్ న్యూస్ : కదిరి రూరల్ మండలంలోని చవిటి తండా కి చెందిన బాలునాయక్ కుమార్తె భూక్య అనురాధ భాయి (బీకాం కంప్యూటర్స్ థర్డ్ ఇయర్) చదువుతున్న విద్యార్థినికి దాతల సహకారంతో ఫీజు చెల్లించడా నికి రు.5,000 సాయంను హార్ట్ టు హెల్ప్ చారి టబుల్ ట్రస్ట్ అధ్య క్షుడు మూడే రవి నాయక్ అందజేశారు. విద్యార్థిని ఫీజ్ చెల్లించడానికి ఇబ్బం దులు పడుతున్న సమయం లో దాత విద్యుత్ శాఖ ఏడిఏ చైతన్య అందించిన ఆర్థిక సాయంతో విద్యార్థినికి అందజే యడం జరిగింద న్నారు. కార్యక్రమంలో మూడే లక్ష్మీదేవి, నర సింహులు తదితరులు పాల్గొన్నారు.

## దుద్దుకుంట అపర్ణ రెడ్డి ఇంటింటా ఎన్నికల ప్రచారం



పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ : మండలంలో పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి సతీమని దుద్దుకుంట అపర్ణ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారాన్ని గురువారం నిర్వహించారు .ఎన్నికల ప్రచారంలో భాగంగా బ్రాహ్మణపల్లి తాండా, బిసి, ఎస్సీ కాలనీ లలో ప్రతి ఒక్కరిని పలకరిస్తూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వేయించి శ్రీధర్ రెడ్డి ని మరొక సారీ గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి వైఎస్ఆర్సిపి ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వివరిస్తూ మరోసారి శ్రీధర్ రెడ్డి కి ఓటు వేసి గెలిపించాలని కోరారు ఈ సందర్భంగా ఆమె వెంట వైయస్సార్సీపి మండల కన్వీనర్ రంగారెడ్డి, జడ్పిటిసి లక్ష్మీనరసమ్మ, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు తిరుపాల్ నాయక్, కన్యాకుమారి మురళి, మహిళా నాయకురాలు, నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఇండియా ఫర్ ఇండియాకు విరాళం

కదిరి, మేజర్ న్యూస్ : ఆర్.డి.టి సంస్థ ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోంది. అందు లో భాగంగా కదిరి నందు మొటుకు పల్లిలో వున్న ఆర్. డి.టి సంస్థలో బధి రులకు, వికలాంగులకు పాఠశాల, ఉచిత వైద్య సేవలు కొనసాగిస్తు న్నాయి. వీరి సేవలకు గాను తన వంతు విరా ళంగా కదిరి డిపో అసి స్టెంట్ మేనేజరు హరిమోహన్ రూ.5వేలు విరాళముగా ఆర్.డి.టి సంస్థ సిబ్బందికి మంగళ వారం అందజేశారు. ప్రతి ఏటా తమ కుటుంబ సభ్యులు రూ.10,000లు ఇస్తా రని, అలాగే తాను నెల కు రూ.500 తన భార్య క్రిష్ణవేణి కూడా నెలకు రూ.500 లు ఇచ్చి సేవకార్యక్ర మం లలో పాలుపంచు కుం టున్నామని హరిమోహన్ తెలిపారు. ఈ సందర్భంగా నే ఆర్డిటి సిబ్బంది అసిస్టెంట్ మేనేజర్ హరి మోహన్ కి అభినందనలు తెలియజేశారు.



# సూపర్ సిక్స్ హామీలపై ఇంటింటి ప్రచారం



తనకల్లు, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ అన్ని వర్గాలను దృష్టి లో ఉంచుకొని రూపొం దించిన సూపర్ సిక్స్ హామీలపై ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్, ఎంపీ అభ్యర్థి పార్థసారథి లు మండల పరిధిలోని రాచినేపల్లి పాము దుర్తిపల్లి, బండ కాడిపల్లి, ఎస్సీ కాలనీ లలో ఇంటింటికి తిరు గుతూ విస్తృత ప్రచా రం చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ రైతుకు ప్రతి ఏటా 20 వేలతో పాటు ప్రతి ఇంటికి మూడు ఉచిత గ్యాస్ సిలిం దర్లు, ప్రతి మహిళకు నెలకు 15000 మూడు వేలు, నిరు ద్యోగ భృతి, స్కూలుకు వెళ్లే ప్రతి విద్యార్థికి ఏడాదికి 15000 వేలు అందించడమే గాక రాష్ట్రంలోని మహిళ లందరికీ ఎక్కడికి వెళ్లాలన్నా ఉచిత బస్సు ప్రయాణం కార్యక్రమాలు తెలు గుదేశం పార్టీ చేపడుతుందన్నారు. 2024లో తెలుగుదే శం, జనసేన,బిజెపి పార్టీల ఉమ్మడి ప్రభుత్వం ఏర్పడు తుందని కదిరి నియో జకవర్గంలో అభివృద్ధికి స్వాగతం పలుకుదాం అన్నారు. అభివృద్ధి లేని రాష్ట్రానికి దిశా నిర్దేశం చేసి అభివృద్ధి పరిచే సత్తా ఉన్న నాయకుడు మన చంద్రబాబు నాయు డని ముఖ్యమంత్రిని చేసుకోవడం మన అందరి బాధ్యత అన్నా రు.2024 ఎన్నికల్లో రెండు ఓట్లు సైకిల్ గుర్తుపై వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించా లన్నారు.ఈ కార్యక్ర మంలో మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి, మాజీ కన్వీనర్లు రాజారెడ్డి శంకర్ నాయుడు, దినకర ప్రసాద్ నాయుడు మాజీ జెడ్పిటిసి రవీంద్రరెడ్డి, మస్తాను, బావ, ప్రవీణ్ కుమార్, స్థానిక నాయకులు గంగి నాయుడు తో పాటు పలువురు నా యకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగన్‌తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : రాష్ట్ర అభివృద్ధి ముఖ్యమం త్రి వైయస్ జగన్మోహన్ రెడ్డితోనే సాధ్యమని పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి తనయుడు దుద్దుకుంట కిషన్ రెడ్డి అన్నారు. మంగళ వారం ఆయన మండ లంలోని వడ్డీ వారి పల్లి, ఎం.కొత్తపల్లి, మామిళ్ళకుంటపల్లి, తోట్లవారిపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఇంటికి వెళ్లి, ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డిని మరొకమారు గెలిపించి అభివృద్ధికి తోడ్పడా లని ప్రజలను కోరారు. అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాలు పారదర్శకంగా అందా లంటే రెండవసారి ముఖ్యమంత్రి జగన్మో హన్ రెడ్డిని గెలిపించాలని ఆయన తెలి పారు. మే 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని అభ్య ర్థించారు. అంతకు ముందు ఆయనకు నాయకులు, కార్యక ర్తలు ఘనంగా స్వాగ తం పలికారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రంగారెడ్డి, కన్వీనర్ రాజు నాయుడు, సర్పం చులు, జగన్మోహన్ చౌదరి, గోవిందు, వీరభద్ర, ఎంపీటీసీలు, నాయకులు, రాజారెడ్డి, భాస్కర్ రెడ్డి, బైపిరెడ్డి, కృష్ణారెడ్డి, ఈశ్వర్ రెడ్డి, రామస్వామి రెడ్డి, మైనార్టీ నాయకులు షామీర్ భాష, లక్ష్మి రెడ్డి, కృష్ణారెడ్డి, మోపురెడ్డితో పాటు ఆ పంచాయతీకి చెందిన, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట విజయానికి కృషి

### – మండల టిడిపి నాయకులు



నల్లచెరువు, మేజర్ న్యూస్ : కదిరి ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్ గెలుపునకు ప్రతి ఒక్కరూ కలిసి కట్టుగా కృషి చేయాలని కన్వీనర్ రాజశేఖర్, మాజీ ఎంపీపీ మాబు సాబ్, మాజీ కన్వీనర్ దాదేం శివారెడ్డి, మాజీ సింగల్ విండో అధ్యక్షులు అంజినప్ప పేర్కొ న్నారు. మంగళవారం టీడిపి మైనార్టీ నాయ కులు బార్ బషీర్ అహ్మద్ నివాసం లో పాత్రికేయులు సమావేశం నిర్వహించారు. పలువురు నాయకులు మాట్లాడుతూ కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ ఎన్నికల ప్రచారంలో భాగంగా 18న గురువారం మండల పరిధిలోని. పి కొత్తపల్లి, బాలేపల్లి తాండా, ఏం.అగ్ర హారం, అల్లుగుండు పంచాయతీలలో ప్రచారం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.ప్రతి ఒక్కరూ కార్యక్రమంలో పాల్గొని ఇంటింటా వెళ్లి మేనిఫెస్టోను వివరించి పార్టీ గెలుపునకు తమ వంతు పాత్ర పోషించాలన్నారు. సింగల్ విండో మాజీ ప్రెసిడెంట్ ఎద్దుల అంజినప్ప మాట్లాడుతూ ఒక్క అవకాశం అంటూ ముఖ్య మంత్రి గెద్దె నెక్కిన వైఎస్ జగన్మో హన్ రెడ్డి ప్రజలకు ఏమి మంచి చేసారని, అవినీతి, అక్రమాలతో నే ఐదేళ్లు గడిచాయని, ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలకి మోసం చేయడమే కాక, అభివృద్ధికి అడ్డు పడుతూ రాజధానిని ఏర్పాటు చెయ్యలేక పోయారన్నారు. చంద్ర బాబు అభివృద్ధికి మారుపేరు అని, ఆయన పాలనలో ఎన్నో సంక్షేమ పథకాలు, పరిశ్రమలు, వచ్చాయని ఎంతో సంతోషంగా ఉండే వారని ఈ సైకో పాలన పోవాలని ప్రజలు వేచి చూస్తున్నారని, వచ్చే ఎన్నికల్లో ఓటు రూపంలో బుద్ధి చెప్పేం దుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి వెంకటప్రసాద్ గెలుపు నకు ప్రతి ఒక్కరూ కలిసి మెలిసి కట్టుగా పనిచేయాలని కోరారు. మాజీ వైస్ ఎంపీపీ బోలె రామ్మోహన్, పి.కొత్త పల్లి మాజీ సర్పంచ్ వెంకట రమణ, మాజీ వైస్ ఎంపీపీ జయరాం రెడ్డి, కిరణ్ నాయుడు, రమేష్, కరుణాకర్ నాయుడు, సతీష్, ప్రసాద్, లక్ష్మి నారాయణ,వీరా, సూరి, గోవింద్ నాయక్ తదితరుల పాల్గొన్నారు.

## సుస్థిర పాలన అందించే టిడిపికే పట్టంకట్టండి

### – కూటమిల అభ్యర్థి డాక్టర్ సునీల్



మడకశిర మేజర్ న్యూస్ : సుస్థిర సుభిక్ష పాలన అందించే తెలుగుదేశం పార్టీకే మరో మారుపట్టం కట్టాలని కూటమిల అభ్యర్థి డాక్టర్ సునీల్ కుమార్ ప్రజల ఉద్దేశించి పిలుపునిచ్చారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళ వారం మడకశిర మండల పరిధిలోని వివిధ పంచాయ తీల్లో ప్రచారం చేపట్టారు. కూటమిల అభ్యర్థి సునీల్ చేపట్టిన ప్రచారానికిప్రధానంగా గ్రామీణ మహిళలు హారతు లు ఇచ్చి స్వాగతిస్తూ ప్రచార పర్వంలోపాల్గొన్నారు .ఇందులో భాగం గానే హరే సముద్రం గ్రామంలో నిర్వహించిన రచ్చబండ కార్యక్రమంలోప్రజలు పలు సమస్యలను ఆయ న దృష్టికి తేగా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే గ్రామంలోని ప్రతి సమస్యని పరిష్కస్తామని భరోసా ఇచ్చారు. జరగబోయే ఎన్నికల్లో టిడిపికి ఓటుతో పట్టం కట్టే విధంగా చూడాలని పేర్కొ న్నారు. తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఈ పథకాల గురించి ప్రజలు అవగాహన చేసుకునేందుకు ఉత్సాహంతో ముందుంటు న్నారన్నారు. ఈ కార్యక్రమంలోమాజీ ఎంపీపీ అశ్వత్ రామప్ప, యువ నాయకుడు నరసే గౌడ్, మాజీ మండల కన్వీనర్ రామాంజనేయులు,ఈశ్వర్ సాగర్, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల కదన రంగానికి సిద్ధం..

- సెంటిమెంట్ ప్రకారం ముత్తవకుంట్ల నుంచి ప్రారంభం...
- పార్టీ శ్రేణులతో మాజీ మంత్రి పరిటాల సునీత సన్నాహాలు..

**రామగిరి మేజర్ న్యూస్:** ఎన్నికల కదన రంగానికి ఇక అంతా సిద్ధం కావాలని పార్టీ శ్రేణులకు మాజీ మంత్రి పరిటాల సునీత పిలుపునిచ్చారు. రామగిరి మండలం వెంకటాపురంలో మంగళవారం పార్టీ ముఖ్య నాయకులతో కీలక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కనగానపల్లి మండలం ముత్తవకుంట్ల, తల్లిమడుగు ల గ్రామాల నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ తన భర్త పరిటాల రవి హయాం నుంచి ఎప్పుడు ఎన్నికల ప్రచారం కానీ, ఇతర ముఖ్యమైన కార్యక్రమాలు ప్రారంభించినా అది కనగానపల్లి మండలం ముత్తవకుంట్ల నుంచి ప్రారంభించేవార న్నారు. ఆ తర్వాత నేను కూడా ఇదే సాంప్రదాయాన్ని పాటిస్తున్నట్టు చెప్పారు. 2024ఎన్నికల నేపథ్యంలో ముత్తవకుంట్ల గ్రామం నుంచే అధికారికంగా ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభిస్తున్నట్టు ఆమె తెలిపారు. ఈనెల 18న ఉదయం 10గంటలకు ఈ ప్రచారం ప్రారంభమవుతుందని.. అలాగే అదే రోజు సాయంత్రం ముత్తవకుంట్ల, తల్లిమడుగుల గ్రామాల్లో ఇంటింటా



ప్రచార కార్యక్రమం ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలన్నారు. గత ఎన్నికల్లో జరిగిన చిన్న చిన్న పొరుపాట్లకు తావివ్వకుండా.. ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేయాలని సూచించారు.

తమకు సెంటిమెంట్ గా ఉన్న ముత్తవకుంట్ల నుంచి ప్రచారాన్ని ప్రారంభించి.. విజయంతో తిరిగి వద్దామన్నారు.

జనం కోసమే
సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.

ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

# ప్రతి హామీని నెరవేర్చిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి

- పెద్ద ఎత్తున పార్టీలోకి వలసల పర్వం
- మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

గాండ్లపెంట,మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని ఎస్ ఆర్ కన్వెన్షన్ హాల్ సమీపాన మంగళ వారం రాయలసీమ కోఆర్డినేటర్ ,రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామ చం ద్రారెడ్డి పర్యట నలో భాగంగా కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి బివిస్ మక్బుల్ ఆధ్వ ర్యంలో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేశారు. మండలంలోని 14 గ్రామపంచా యతీ ల నుండి దాదాపు 165 కుటుంబాలు తెలుగుదేశం పార్టీ వీడి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఇందులో భాగంగా ఎమ్మెల్యే అభ్యర్థి బివిస్ మక్బుల్ మాట్లాడుతూ ఇచ్చిన హామీలను పూర్తిస్థా యిలో మాట తప్ప కుండా అమలు చేసి చూపించిన ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని, గ్రామ స్వరాజ్యంతోనే అభివృద్ధి సాధ్యమని నమ్మి సచివాలయ వ్యవస్థ తీసుకువచ్చి గడపగడపకి సంక్షేమ పథకాలు అందించారు. అదేవిధంగా వాలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రతి ఒక్క సంక్షేమ పథకాన్ని అర్హు లైన ప్రతి ఒక్కరికి కుల, మతం, పార్టీలు బేదం లేకుండా సంక్షేమ పథ కాలను పంపిణీ చేసిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్నారు. గతంలో జన్మభూమి కమిటీల ద్వారా దోచు కోవడం దాచుకోవడం తప్ప ప్రజలకు ఏ విధమైన మేలు చేయడం గాని అభివృద్ధి గాలికి వదిలిన చంద్రబాబు కల్లుబొల్లి మాటలను నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని ఆయన తెలి పారు. మరో మారు కదిరి నియోజవర్గంలో ముచ్చటగా మూడోసారి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయబోతున్నామన్నారు. అనంతరం రాష్ట్ర మంత్రి



పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లా డుతూ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ సుపరి పాలన చూసి తెలుగు దేశం పార్టీ నుండి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నటు వంటి నాయకులకు కండువా లు వేసి సాధణంగా ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ కార్యకర్తల ప్రజల ఉత్సాహం చూస్తుంటే 2019లో కన్నా 2024లో రెట్టింపు స్థాయి మెజార్టీతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కదిరి నియోజవర్గంలో గెలవబోతోం దని, ఇచ్చిన హామీల ను పూర్తిస్థాయిలో నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికె దక్కుతుందని, చంద్రబాబు తప్పుడు హామీలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని, మరో మారు 2024లో ప్రజా ప్రభుత్వం ఏర్పాటు కానున్నదని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎస్ మక్బూల్, హిందూపురం పార్లమెంట్ అభ్యర్థి బోయ శాంతమ్మలను అత్యధిక మెజారిటీ గెలిపించాలని మంత్రి కోరారు. ఈ కార్యక్ర మంలో కదిరి వైసిపి అభ్యర్థి బి.ఎస్ మక్బూల్,ఎంపీ అభ్యర్థి బోయ శాంత మ్మ ,కదిరి నియోజ కవర్గ ఎన్నికల ఇన్చార్జ్ పూల శ్రీనివాస్ రెడ్డి , మాజీ శాసనసభ్యులు అత్తార్ చాంద్ బాషా, మాజీ వైసీపీ సమన్వ యకర్త ఎస్ఎండి ఇస్మాయిల్, బిసి నాయకులు బత్తల హరి,బత్తల వెంకటర మణ, రాష్ట్ర కార్యదర్శి వజ్రా భాస్కర్ రెడ్డి , వైసీపీ యువ నాయ కులు సాదాత్, ఎన్ పి కుంట నాయకులు జగదీశ్వర్ రెడ్డి, నవ యువ నాయకులు బివిస్ అఖిల్, స్థానిక సర్పంచ్ రహమతు ల్లా, మండల కన్వీనర్ గజ్జల రవీంద్రరెడ్డి , రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి జక్కల లక్ష్మీ నరసింహ గౌడ్, జిల్లా జడ్పీ కోఆప్షన్ సభ్యులు ఫయాజ్ అలీ, జేసిఎస్ కన్వీనర్ పోరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, రవి చంద్రారెడ్డి, వైఎస్ ఆర్సిపి అధికార ప్రతి నిధి హరి ప్రసాద్ రెడ్డి, జిల్లా మైనార్టీ కార్యదర్శి ఎస్.జె బావుద్దీన్, కృష్ణారెడ్డి, మండల ఆర్బికే చైర్మన్ వై.వి శంకర్ నాయుడు, రామాంజనేయులు రెడ్డి, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# మంత్రి పెద్దిరెడ్డికి స్వాగతం పలికిన ముస్లిం పెద్దలు..

నంబులపూలకుంట, మేజర్ న్యూస్: మండల పరిధిలోని పెడబల్లి పంచాయతీలో వైయస్సార్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహిస్తు న్న సందర్భంగా ఆ పార్టీకి సంబంధించిన ముస్లిం పెద్దలు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి ఘన స్వాగతం పలికారు. సందర్భంగానే మంత్రికి దుశ్యాలవలు కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. అనంతరం మంత్రి పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి ప్రతి ఒక్క రిని ఆత్మీయ పలకరింపు చేసుకొని మరొకసారి వైయస్సార్ పార్టీకి ఓటు వేసి కదిరి ఎమ్మె ల్యే అభ్యర్థి మక్బూల్, ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మను గెలిపిం చాలని ముస్లింలకు సూచించారు %శ్రీ%.ఈ కార్యక్రమంలో మబ్బాష ,రఫీ, ఇస్రాత్ భాష, మౌలాలి, రసూల్, కలాం ఖాద ర్బాషా, చాంద్ బాషా, ఆలంవలి, రసూల్ తదితరులు పాల్గొ న్నారు.

# లాడ్జిల్లో అక్రమాలకు తావిస్తే చట్టపరమైన చర్యలు..

- అనంతపురం డీఎస్పీ జి.వీర రాఘవరెడ్డి

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : లాడ్జిల్లో అక్రమాలకు తావిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని అనంతపురం డీఎస్పీ జి.వీర రాఘవరెడ్డి సూచించారు. ఒన్ టౌన్ సి.ఐ వి.రెడ్డెప్పతో కలిసి ఆయన నగరంలోని పలు లాడ్జిలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. లాడ్జి నిర్వాహకులు, సిబ్బందితో డీఎస్పీ మాట్లాడారు. లాడ్జిల్లోని ప్రతీ గదిని క్షుణ్ణంగా తనిఖీ చేసి పలు సూచనలు చేశారు. రికార్డుల నిర్వహణ పక్కాగా ఉండాలన్నారు. అనుమానాస్పదులు లాడ్జిల్లో బస చేసిన సమయంలో పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.



# జిల్లాకు కేటాయించిన బిఎస్ఎఫ్ అధికారులతో ఎస్పీ సమావేశం..

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఎన్నికల కోసం జిల్లాకు కేటాయించిన కేంద్ర సాయుధ బలగాల అధికారులతో డి.పి.ఓ లోని తన ఛేంబర్లో సమావేశమయ్యారు. జిల్లాలో స్థానిక పోలీసులతో కలిసి బిఎస్ఎఫ్ బలగాలు నిర్వహిస్తున్న ఫ్లాగ్ మార్చ్, రూట్ మార్చ్, వెహికల్ చెకింగ్, ఈవిఎంలు భద్రపరిచిన స్ట్రాంగు రూం సెక్యూరిటీ విధులను ఎస్పీ సమీక్షించారు

జిల్లాలో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడమే లక్ష్యమని... ప్రజలు ఈ ఎన్నికలలో నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకునేలా భరోసా కల్పించడానికి సమిష్టి విధులు కొనసాగిద్దామని ఎస్పీ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీలు ఆర్ విజయభాస్కర్ రెడ్డి, ఎస్ లక్ష్మినారాయణరెడ్డి (ఏ.ఆర్) , జిల్లాకు కేటాయించిన మూడు బిఎస్ఎఫ్ కంపెనీలకు చెందిన కమాండెంట్




కె.ఎస్ నాటియల్, ఏ.సి లు ధర్మేంద్ర సింగ్, సంతోష్ భట్, డి.సి ఎస్ ఎస్ శైయని, సి.ఐ లు సతీష్ బలసో, కేదార్మల్ చౌదరి, సంతోష్ లు పాల్గొన్నారు.

# సైకో జగన్ ప్రభుత్వాన్ని ఇంటికి పంపుదాం

-ఇంటింటా ప్రచారంలో భీమనేని ప్రసాద్ నాయుడు



**ధర్మవరం మేజర్ న్యూస్** రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి తరపున పోటీ చేస్తున్న బిజెపి టిడిపి జనసేన అభ్యర్థులను గెలిపించి రాక్షస జగన్ ప్రభుత్వాన్ని గద్దెను దింపాలని 25 వ వార్డు టిడిపి ఇన్చార్జ్ భీమినేని ప్రసాద్ నాయుడు ఓటర్లకు పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలోని 25వ వార్డులో టిడిపి అభిమానులు కార్యకర్తలతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ కు ఒక్క అవకాశం ఇచ్చినందుకు రాష్ట్రాన్ని 25 ఏళ్లు ఎనుకు నెట్టేసారన్నారు. దోచుకొని దాచుకోవడమే వైసీపీ నాయకులకు దినచర్య మారిందన్నారు. వీటివల్ల రాష్ట్రంలో అభివృద్ధి పూర్తిగా కుంటుబడిందన్నారు. రైతు చేనేతలను కూడా ఆదుకోలేని దుస్థితిలో జగన్ ప్రభుత్వం ఉండడం వల్ల ప్రతి ఒక్కరూ బాధపడే పరిస్థితి ఏర్పడిందన్నారు. వైసీపీలో సాగుతున్న అవినీతి భూదంద దౌర్జన్యాలు కు విసిగి చెందిన ప్రజలు ఎప్పుడు తెలుగుదేశం పార్టీకి పట్టం కడదామన్న ఎదురుచూస్తూ న్నారన్నారు. అభివృద్ధిలో పూర్వ వైభవం రావాలంటే చంద్రబాబు నాయుడు తోనే సాధ్యమని ఆయన పేర్కొన్నారు. ఆయన ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను సైతం ఓటర్లకు ఇంటింటికి వెళ్లి వివరించడం జరుగుతుందన్నారు. ప్రతి ఆడపడుచుకు నెలకి 1500, ఏప్రిల్ నెల నుంచే వృద్ధుల వితంతువులకు రూ.4000 రూపాయలు పించను, వికలాంగులకు రూ.6000 పింఛన్ అందించే బాధ్యతను చంద్రబాబు నాయుడు తీసుకుంటారన్నారు. అదేవిధంగా ప్రతి ఇంటిలో చదువుకునే పిల్లలందరికీ ఏడాదికి ఒక్కొక్కరికి 15000 చొప్పున అందించడంతోపాటు నిరుద్యోగ భృతి కింద రూ 3000, ప్రతి రైతుకు ఏడాదికి రూ.20,000, ప్రతి ఇంటికి మూడు గ్యాస్ సిలిండర్లు, ప్రతి మహిళ కు ఉచిత ఆర్టీసీ ప్రయాణ సౌఖ్యరం కూడా తెలుగుదేశం పార్టీ అధికారం లోకి రాగానే ఈ పథకాలన్నీ ప్రవేశపెట్టే బాధ్యత చంద్రబాబు నాయుడు దే అన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డం సూరి, చీమల రామాంజి, అమర్నాథ్ చౌదరి, క్లస్టర్ రామాంజి జయరాములు ఆది కేశవులు, ఎల్.రాజు పూజారి పోతులయ్య, జనార్ధన, అంకన్న, చిరంజీవి, ఖండే రామాంజనేయులు, కండే గంగాధర్, అల్లాబకాస్, చీమల సూరి, సాయినాథ్ ,నారాయణస్వామి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ నుండి తెలుగుదేశం పార్టీలోకి చేరిక



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** పెనుకొండ పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో నుంచి ఎమ్మెల్సీ ఇక్బాల్ ఆధ్వర్యంలో ఎస్టీ బాబా సమక్షంలో గుట్టూరు గ్రామం నుంచి పది కుటుంబాలు తెలుగుదేశం పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో ముస్లింలను ప్రభుత్వం గుర్తించలేదని, ముస్లింలకు తగిన స్థానాన్ని కల్పించలేదని, తెలుగుదేశం పార్టీ హయాంలోనే ముస్లింల అభివృద్ధి జరుగుతుందన్న ఉద్దేశంతోనే మేము పార్టీలోకి చేరామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ బాబా, మహమ్మద్ గౌస్, యస్ మహబూబ్ బాషా, యస్ మహమ్మద్, జి మహబూబ్ బాషా, శెక్షావలి, రాజు, సూర్యనారాయణ, ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో యువత భాగస్వాములు కావాలి

-ఎన్నికల ప్రచారంలో అమిలినేని యశ్వంత్



**శెట్టూరు, మేజర్ న్యూస్** కంబ దూరు మండలం మరిమాకులపల్లి గ్రామంలో కళ్యా ఐదుర్గం తెలుగు దేశం, బీజేపీ, జనసేన పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేందట బాబు తనయుడు అమిలినేని యశ్వంత్ చౌదరి యువతతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా అమిలినేని యశ్వంత్ మాట్లాడుతూ ఈ ఐదేళ్ల పాలనలో జగన్మోహన్ రెడ్డి యువతకు వాలంటీర్ ఉద్యోగాలు తప్ప వేరే ఇతర శాఖలో కానీ, పరిశ్రమలు తెచ్చి ఉద్యగాలు కల్పించిన దాకలాలు లేవు. ఇక ఉపాధి కూడా లేక ఎంతో మంది వలసలు వెళ్లి నగరాల్లో చిన్నా చితక పనులు చేసుకుంటూ కటుంబ పోషణ చేస్తున్నారు.. అందుకు యువత ముందుకు వచ్చి ఎన్నికల్లో భాగస్వాములై తెలుగుదేశం పార్టీకి మద్దతు తెలపాన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే తప్పకుండా రాస్తానికి పరిశ్రమలు వస్తాయి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశలు మెరుగుపడతాయని, అందులోను కేంద్ర ప్రభుత్వం కూడా అధికారంలోకి వస్తే మంచి పరిశ్రమలు వస్తాయని వీటన్నింటిని గుర్తించుకుని తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే ఎంపీ అభ్యర్థులు అమిలినేని సురేంద్ర బాబుకి, అంబికా లక్ష్మీనారాయణకి సైకిల్ గుర్తుకు ఓటేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్రతిభ సర్టిఫికెట్లు అందజేత



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో గల లిటిల్ ఏంజిల్స్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ పాఠశాల యందు నర్సరీ ఎల్కేజీ యూకేజీ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్ ఫైల్స్ ప్రోగ్రెస్ విద్యార్థి తల్లిదండ్రులకు స్కూల్ కరస్పాండెంట్ భారతి శ్రీనివాస్ అందించారు. ఈ సందర్భంగా ఆ పాఠశాల నందు విద్యార్థులు వారి తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఈ సమావేశంలో ఆ స్కూల్ కరస్పాండెంట్ భారతి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులకు ప్రతినెల పరీక్షల నిర్వహించి వారిలోనూ ప్రతిభను గుర్తించేందుకు నెల నెల ప్రోగ్రెస్ ఉంటుందన్నారు. ప్రతి విద్యార్థికి గ్రాడియట్స్ సర్టిఫికట్లను విద్యార్థి తల్లిదండ్రులకు అందించారు. పరీక్షలు పూర్తయిన తర్వాత పిల్లలను ఇంట్లోనే తల్లిదండ్రులు శ్రద్ధగా రోజు హెూమ్ మార్క్ చేయిస్తూ ఇంటి వద్దనే చదువుకునేలా వద్దా వహించాలని తల్లిదండ్రులకు సూచించారు. ఎండాకాలంలో విద్యార్థులను ఎక్కువ బయటకు తిరగనీయకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వారి తల్లిదండ్రులు తోటి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మండల టాపర్‌కు బాసటగా నిలిచిన లయన్స్ క్లబ్ సభ్యులు

**కనేకల్లు, మేజర్ న్యూస్ :** ఇంటర్ మొదటి సంవత్సరం లో మండల టాపర్ గా నిలిచిన అయేషా కు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రోత్సహక నగదు 10వేలు రూపాయలను అందచేసిన నిర్వాహకులు. ఈ సందర్భంగా వేలూరు మరియప్ప మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలో చదివి అత్యుత్తమ ఫలితాలు సాధించిన ఆయేషా ద్వితీయ సంవత్సరంలో జిల్లా ఫస్ట్ రావాలని అన్నారు. ప్రైవేట్ కళాశాలలో లక్షలు పెట్టిన నాణ్యమైన విద్య అందడం లేదు ప్రభుత్వ కళాశాలలో డిగ్రీ చదివిన లెక్చరర్ లో ఉండడం వలన మేలైన ఫలితాలు వస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మాబుసాబ్, బీటీ రమేష్, జయరాం చౌదరి, చంద్రశేఖర్ గుప్తా, చాంద్ బాషా, శరబనగౌడ్ అశోక్, విద్యార్థి తండ్రి అబ్దుల్ రఫ్ తదితరులు పాల్గొన్నారు.



## భేషజాలకు పోకుండా పార్టీ అభివృద్ధికి పనిచేద్దాం

-ఉమ్మడి బీజేపీ అసెంబ్లీ అభ్యర్థి విజయానికి అండగా నిలుద్దాం
-జనసేననాయకులు అరిగెల భాస్కర్ పిలుపు



**ధర్మవరం మేజర్ న్యూస్** బేషజాలకుపోకుండా పార్టీ అభివృద్ధికి పనిచేస్తూ అధినేత పవన్ కల్యాణ్ పిలుపు మేరకు ఎన్డీఏ ఉమ్మడి బీజేపీ, టీడీపీ అభ్యర్థుల విజయానికి కృషిచేద్దామని జనసేన నాయకులు అరిగెలబాస్కరాయల్ పిలుపు నిచ్చా రు. సిద్దార్థ థియేటర్ నిర్వాహకులైన అరిగెల బాస్కర్ రాయల్ నాలుగు రోజుల క్రితం పవన్ కళ్యాణ్ సమక్షంలో ఆ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. జనసేన పార్టీలోకి చేరినతరువాత మొదటి సారిగా మంగళవారం పట్టణానికి చేరుకున్నారు. ఈ సం దర్భంగా జనసేన వీరసైనికులు, జనసేన యువత, నాయకులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అరిగెల బాస్కరాయల్ మాట్లాడుతూ.....మా కుటుంబం ప్రజారాజ్యం పార్టీ ఆవిర్భావం నుంచి ఆ పార్టీలో ఉండేవారమన్నారు. ప్రజారాజ్యం పార్టీ కాంగ్రెస్లోకి విలీనమైన తరువాత కొన్నాళ్లు రాజకీయంగా దూరం కావాల్సి వచ్చిందన్నారు. తిరిగి పవన్ కల్యాణ్ స్థాపించిన జనసేనపార్టీలో ఆయనసమక్షంలోనే చేరడంతో తాము స్వంతగూటికి చేరినట్టు అయిందన్నారు. ధర్మవరం నియోజవర్గ వ్యాప్తంగా అందరిని కలుపుకుని జనసేన అభివృద్ధి కోసం తమవంతు కృషిచేస్తానని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుత సార్వత్రిక ఎన్నికలలోజనసేన, టీడీపీ, బీజేపీ పార్టీలు ఎన్డీఏ కూటమిగా ఏర్పడి రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటుచేయడానికి కృషిచేస్తుండగా ప్రజలు కూడా ఎన్డీఏను గద్దెనెక్కిం చడానికి ఎదురుచూస్తుండటం శుభపరిణామమన్నారు. జనసేన అధినేతపవన్ కళ్యాణ్ పిలుపు మేరకు ధర్మవరం నియోజకవర్గంలో కూడా అందరిని కలుపుకుని పోతూ ఎన్డీఏ నిర్ణయించిన అభ్యర్థులను గెలిపించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ధర్మవరం బీజేపీ అసెంబ్లీ అభ్యర్థిగా సత్యకుమార్ యాదవ్, ఎంపీ అభ్యర్థిగాటీడీపీ నుంచి బీకే పార్థసారథిలను అత్యధిక మెజారిటీతో గెలిపించడానికి శాయుశక్తుల పనిచేయాలని ఆయన శ్రేణులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కావేటి మల్లికార్జున, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్సీ ఇక్బాల్‌ను కలిసిన మైనార్టీ నాయకుడు ఫిరోజ్ బాషా



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** మాజీ ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్‌ను పెనుకొండ నియోజకవర్గ మైనార్టీ ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ బాషా మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల ఇక్బాల్ వైకాపాకు రాజీనామా చేసి తేదేపా తీర్థం పుచ్చుకోవడం జరిగింది. ఇందులో భాగంగానే ఆయన పెనుకొండలో మైనార్టీ సదస్సు నిర్వహించడానికి విచ్చేయడంతో ఈ కార్యక్రమానికి హాజరైన ఫిరోజ్ బాషాతో పాటు పలువురు మైనార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలువగా ఆయనకు పుష్పగుచ్చాలు అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మైనార్టీల రక్షణ తెలుగుదేశంతోనే సాధ్యమని భావించి నిబద్ధత, నిజాయితీ కలిగిన ఓ పోలీసు అధికారిగా పేరు ప్రఖ్యాతలు పొంది అనంతరం ఎమ్మెల్సీగా పదవులు నిర్వహించి వైకాపాలో మైనార్టీలకు జరుగుతున్న అన్యాయాన్ని గుర్తించి పదవికి పార్టీకి రాజీనామా చేసి తెలుగుదేశంలో చేరడం ఆనందదాయకమని, ఆయన అడుగుజాడల్లో మైనార్టీలంతా నడవడానికి సిద్దంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో చాంద్‌బాషా, బాబావలితో పాటు మల్లాపల్లి పంచాయతీ అధ్యక్షులు శ్రీధర్, నాగేంద్ర పాల్గొన్నారు.

## జోరుగా టిడిపి ప్రచారం



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** సోమందేపల్లి మండల కేంద్రంలోని మారుతి నగర్, శివానగర్ నందు టిడిపి, జనసేన, బిజేపి పార్టీల నాయకులు, కార్యకర్తలు విస్తృతంగా ఇంటింటా ప్రచార కార్యక్రమం నిర్వహించి బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ సూపర్ సిక్స్ పథకాల గురించి తెలియచేస్తూ, వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిని సవితమ్మను గెలిపించాలని ప్రచార కార్యక్రమం చేస్తున్నారు. సోమందేపల్లి మండల తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీ నాయకులు, నీరుగంటి చంద్ర, సూరి, కిష్ట వడ్డే శివప్ప, శీనప్ప, జేబీ ఉల్లా, సిరి, బండారు నాగప్ప కార్యకర్తలు పాల్గొన్నారు.



## సరిహద్దు ప్రాంతాలలో పోలీసుల దాడులు

**- 600 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం...**

**- 120 లీటర్ల నాటు సారా స్వాధీనం... 4 కేసుల నమోదు**

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : అనంతపురం, నం ద్యాల జిల్లాల సరిహద్దు అట వీ ప్రాంతంలో ఇరు జిల్లాల సెబ్ విభాగం పోలీసులు మంగళవారం జాయింట్ ఆప రేషన్ నిర్వహించారు. ఇరు జిల్లాల ఎస్పీల ఆదేశాలతో జిల్లాల సరిహద్దు ప్రాంతాల సెబ్ విభాగాల అధికారు, సిబ్బంది సంయుక్తంగా దాడులు చేశారు. యాడికి మండలం గుడిపాడు-బూర్జుల రహదారికి ఆనుకుని ఉన్న అటవీ ప్రాంతం , నంద్యాల జిల్లా అవుకు మండలం కొండమనాయనపల్లి, పరిసర ప్రాంతాలలో నాటు సారా స్థావరాల కోసం జల్లెడ పట్టారు. ఇరు జిల్లాల సరిహద్దుల్లోని నాటు సారా తయారీ స్థావరాలపై రైడ్ చేసి 4,600 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం చేసి120 లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకున్నారు. మొత్తం 4 కేసులు నమోదు చేశారు. ఈ సంయుక్తదాడుల్లో జిల్లాలోని గుత్తి, తాడిపత్రి సెబ్ సి.ఐ లు శివసాగర్ , కె.వి.ఎస్ ఫణీంద్ర , సిబ్బంది... నంద్యాల జిల్లా బనగానపల్లి సెబ్ సి.ఐ జోగేంద్ర, సెబ్ టాస్క్ ఫోర్స్ సి.ఐ విజయకుమార్ , సెబ్ ఇంటెలిజెన్స్ ఎస్సై అంజాద్ బాషా , సిబ్బంది పాల్గొన్నారు.

## ఒలంపియాడ్ పరీక్షల్లో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ



పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ : కొత్త చెరువు లోని శ్రీ చైతన్య పాఠశాలలో పలువురు విద్యార్థులు ఇటీవల నిర్వహించిన జాతీయ ఒలంపియాడ్ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి విజయ కేతనం ఎగుర వేశారు. ఈ సందర్భంగా మంగళ వారం పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులను శ్రీ చైతన్య పాఠశాలల ఏజీఎం సుబ్బారెడ్డి అభినందించారు, అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చక్కని ప్రణాళిక బద్ధంగా పోటీ పరీక్షలకు సన్నద్ధం అవడం వల్లనే విజయం సాధించగలుగుతున్నారని తెలిపారు.లెవెల్ టు ఫలితాలలో ఐదవ తరగతి విద్యార్థి మహమ్మద్ సమీర్ మొదటి బహుమతి లెనోవా టాబ్ అందుకున్నాడు, నేహా , లాలిత్యకు రెండవ బహుమతి, 40 మంది విద్యార్థులకు ఐదవ బహుమతి, 280 మంది విద్యార్థులు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ రాధాకృష్ణ, ప్రిన్సిపల్ నవీన్ కుమార్ రెడ్డి, డీన్ హనుమంతు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పులమతిలో ఘనంగా శ్రీరామనవమి ఉత్సవాలు

లేపాక్షి మేజర్ న్యూస్:-మండల పరిధిలోని పులమతి గ్రామంలో వెలసిన పురాతనమైన శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయం లో శ్రీరామనవమి ఉత్సవాలు ఏటా ఘనంగా నిర్వహిస్తారు. అందులో భాగంగా మంగళవారం నాడు ఉదయం శ్రీ ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేక అలంకారాన్ని చేయడం జరిగింది అనంతరం భక్తాదులు గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు మంగళ వాయిద్యాల నడుమ దీపోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు అనంతరం సాయంత్రం శ్రీ సీత రాముల కళ్యాణోత్సవాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అశ్వత్ నారాయణ, ఎంపీటీసీ సభ్యురాలు నాగజ్యోతి, మాజీ ఎంపీటీసీలు తిమ్మారెడ్డి, రామాంజనప్ప, గ్రామ పెద్దలు రామంజి, జెకె ప్రభాకర్ స్వామి పాల్గొన్నారు.



## దళితుల శిరోముండనం కేసులో కోర్టు తీర్పు హర్షణీయం

**- ఎస్సీ ,ఎస్టీ అట్రాసిటీ చట్టంను పటిష్టంగా అమలు పరిచాలి - జిల్లా దళిత ,గిరిజన సంఘాలు డిమాండ్**

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** గత 28 సంవత్సరాల క్రితం తూర్పుగోదావరి జిల్లా ప్రస్తుతం కోనసీమ జిల్లా రామచంద్రపురం మండలం వెంకటాయపాలెం గ్రామంలో ఐదుగురు దళిత యువకులను శిరో ముండనం కేసులో నిందితులకు కోర్టు శిక్ష విధించడం పై జిల్లా ఎస్సీ ఎస్టీ సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం నగరంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ శిరోమండనం సంఘటనపై అప్పట్లో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్టు కింద కేసు నమోదు చేశారన్నారు. 1996 డిసెంబర్ 29న ఈ సంఘటన జరిగిందన్నారు. ఈ కేసులో పదిమంది నిందితులు ఉన్నారు. ప్రధాన ముద్దాయిగా అప్పటి ఎమ్మెల్యే ప్రస్తుత వైసిపి ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు ఉన్నారు. దాదాపు 28 సంవత్సరాల తర్వాత బాధితులకు సత్వర న్యాయం జరిగిపోయిన ఆలస్యంగా అయినా న్యాయం జరిగిందని అనంత పురం జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు నెరమెట్ల ఎల్లన్న తెలిపారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పటిష్టంగా అమలుపరిచినందుకు, న్యాయస్థానంకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేసినారు, అదేవిధంగా బాధితులకు ఉన్న మనోధైర్యం,



ఎంతో స్ఫూర్తిదాయకమని ఈ సందర్భంగా నాయకులు కొని యాడారు. బాధితులు కోర్టు యందు సాక్ష్యం చెబుతూ చట్టాన్ని పటిష్టంగా అమలు అయ్యేలా కృషి చేయాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలోఎస్సీ ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు రవిరాజు ,ఎమ్మార్పీఎస్ సీనియర్ లీడర్ చిన్న పెద్దన్న,జేఏసీ రాష్ట్ర నాయకులు కొర్రపాడు రమణ,బికేస్ ఆనందు జై భీమ్సేన అధ్యక్షులు, ఎస్సీ ఎస్టీ పోరం రాష్ట్ర నాయకులు మీనుగా రామాంజనేయులు, ఎమ్మార్పీఎస్ బండారు చంద్రశేఖర్ వెంకటాపురం, జేఏసీ నాయకులు ఓబులేష్, సత్యమయ్య, సంజీవులు, తోపుదుర్తి ప్రకాష్, ఎర్రి స్వామి, వడియం పేట అంజి తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం మండల కార్యదర్శిపై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలి

**- విహెచ్పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న డిమాండ్**

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: అనంతపురం జిల్లా రాప్తాడు నియోజకవర్గం రాప్తాడు మండలము రామనేపల్లి గ్రామములో నివాసం ఉంటున్న సిపిఎం మండల కార్యదర్శి పోతులయ్య పై అదే గ్రామానికి చెందిన వినోద్ కుమార్ రెడ్డి అతనితోపాటు మరికొం తమంది కలిసి విచక్షణ రహితంగ దాడి చేయడం జరిగిందని దాడి చేసిన వారిపై ఎస్సీ ఎస్టీ కేసుతోపాటు అత్యాయత్నం కేసు నమోదు చేయాలని వారం రోజులు గడుస్తున్న ఇంతవరకు నిందితులను అరెస్టు చేయలేదని తక్షణమే వినోద్ కుమార్ రెడ్డితో పాటు మరికొంతమందిని అరెస్టు చేసి కఠినంగ శిక్షించాలని విహెచ్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న ఎమ్మార్పీఎస్ మహిళ అధ్యక్షురాలు స్వతంత్రకుమారి ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రేకులకుంట రామాంజనేయులు విహెచ్పిఎస్ నాయకురాలు పద్మ సంజీవ్



తదితరులు డిమాండ్ చేశారు. అలా జరగని పక్షంలో బాదితులతో కలిసి డిఎస్పి కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామని వారు అన్నారు.

## గిరిజన తండాలలో తాగునీటి సమస్యలు పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ కు విన్నవించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు**

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి బొకే శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా వడిత్యా శంకర్ నాయక్ మాట్లాడుతూ వేసవి తాండవిస్తున్న సమయంలో గిరిజన తండాలలో తాగునీటి లేక తండా ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నా రన్నారు. తండావాసులకు తాగునీటి సమస్య పరిష్కారం కోసం ప్రత్యేక బడ్జెట్ కేటాయించి ప్రతి తాండాలకు ట్యాంకర్లతో తాగునీటి సౌకర్యం కల్పించాలని కలెక్టర్ ని కోరారు.ఈ కార్యక్రమంలో గిరిజన ప్రజా సమాఖ్య జాతీయ ఉపాధ్యక్షుడు జి మల్లికార్జున నాయక్ పాల్గొన్నారు.



## విద్యుత్ షాక్‌తో ప్రాణాపాయస్థితిలో బాలుడు..

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని మలక వేముల క్రాస్ లో మంగళవారం మిద్దె పైన గల అధిక ఓల్టేజీ విద్యుత్ తీగలు సోకడంతో భువనేశ్వర్ నాయక్ అనే బాలుడు తీవ్ర గాయాల పాలై ప్రాణాపాయ స్థితికి చేరాడు. బంధువులు, గ్రామస్తులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నా యి. మంగళవారం మధ్యాహ్నం తోటి విద్యార్థులతో కలిసి భువనేశ్వర్ నాయక్ వారి ఇంటి మిద్ద పైకి వెళ్లడం జరిగిందని, విద్య పైన చేతికి అందే స్థితిలో ఉన్న ఎల్ టి విద్యుత్ వైర్లు ప్రమాద వశాత్తు తగలడంతో తీవ్ర గాయాలు అయినట్లు తెలిపారు. ఇది గమనించిన బంధువులు బాధి త బాలుడిని కదిరి ఆసుపత్రికి తరలిం చగా విద్యుత్ షాక్ తీవ్రస్థాయిలో తగలడముతో శరీర అంతర్భాగాలు దెబ్బతిని ఉంటా యని వైద్యులు తెలపడంతో మెరుగైన వైద్యం కోసం బత్తలపల్లి ఆర్డిటి ఆసు పత్రికి తరలించినట్లు వారు తెలిపారు. నేటికైనా నివాస ఇళ్లపై నుంచి వెళుతున్న అధిక ఓల్టేజ్ విద్యుత్ వైర్లను ఇళ్ళకు దూరం గా మార్పించేలా చర్యలు చేపట్టాలని వారు కోరారు.

## సాయుధ బలగాల కవాతు

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాలతో శింగనమల మండలంలోని సమస్యాత్మక గ్రామాలలో కేంద్ర సాయుద బలగాలతో కవాతు నిర్వహించారు. జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాల మేరకు మంగళవారం సాయంత్రం శింగన మల మండలంలోని సింగనమల, నాగులగుడ్డం, సి బండమీద పల్లి, ఇరువెందల, కల్లుమడి గ్రామాలలో కేంద్రసాయుధ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ప్రజలు ఎలాంటి భయాందోళనలు చెందకుండా స్వేచ్ఛగా, నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవచ్చని సూచిస్తూ ప్రజల్లో భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో శింగనమల సి.ఐ శ్రీధర్ పర్యవేక్షణలో ... ఎస్సై చంద్రశేఖర్ ఆధ్వర్యంలో స్థానిక పోలీసులు మరియు బిఎస్ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఏన్డీఏ కూటమి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థుల గెలుపుకై అభ్యర్థి గుమ్మనూరు జయరాంతో చర్చించిన ఎమ్మార్పీఎస్ నాయకులు



**గుంతకల్లు రూరల్, మేజర్ న్యూస్ :** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థుల గెలుపుకు ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధన కొరకు 2024 ఎన్నికలలో ఎన్డీఏ కూటమికి మద్దతు ప్రకటించి గ్రామాలలో నియోజకవర్గం మొత్తం ప్రచార కార్యక్రమాలు మరియు రూట్ మ్యాప్‌పై గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే టిడిపి అభ్యర్థి గుమ్మనూరు జయరాంతో చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుంతకల్లు నియోజకవర్గం ఇంచార్జ్ వెంకటేష్ మాదిగ, ఎమ్మెస్పీ రాష్ట్ర అధ్యక్షులు వై కె విశ్వనాథ్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బిసిఆర్ దాసు మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు హరిగోపాల్ మాదిగ, కదిరప్ప మాదిగ, లక్ష్మీనారాయణ మాదిగ, కొమ్ము సాలెం మాదిగ, హరిచంద్ర, నల్లగొండ లాల్ స్వామి, రామాంజనేయులు, సునీతమ్మ, నరసింహులు, నాగరాజు పాల్గొన్నారు.

## వైసీపీకి గుడ్ బై చెప్పి తెలుగుదేశం పార్టీలో చేరిన 47 కుటుంబాలు

### ఎమ్ వెంకటాంపల్లి నుంచి వైసీపీని వీడి టీడీపీలో చేరిన 20 కుటుంబాలు

### కూరాకులపల్లి నుంచి వైసీపీని వీడి టీడీపీలో చేరిన 17 కుటుంబాలు

### నుసికొట్టాల తాండా నుంచి టీడీపీలో చేరిన 7కుటుంబాలు



### ఎమ్. కొండాపురం నుంచి టీడీపీలో చేరిన 3 కుటుంబాలు

**శెట్టూరు, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం మండలం ముద్దినాయనపల్లి పంచాయతీ వెంకటాంపల్లి గ్రామానికి చెందిన చిన్న వెంకటేష్ నాయక్ ఆధ్వర్యంలో 20 కుటుంబాలు హనుమంతు నాయక్, చిన్న రామన్న, భీమ్లా నాయక్ లక్ష్మా నాయక్, శ్రీనివాసులు నాయక్, వంశీ నాయక్, దేవేంద్ర నాయక్, క్రిష్టయ్య, పార్వతి బాయి, వెంకటనాయక్, శాంతి బాయి, గంగరత్నమ్మ, నీలమ్మ, నాలమ పెద్ద నాయక్, సువర్ణమ్మ, శంకర్ నాయక్, లక్ష్మీ బాయి, శ్యామ్ సుందర్ నాయక్, శంకరమ్మ, వెంకటమ్మ, ఎర్రిస్వామి నాయక్, లక్షమక్క, సాలమ్మ, కమలమ్మ, లు, కంబదూరు మండలం కురాకులపల్లి గ్రామానికి చెందిన 17 కుటుంబాలు గొల్ల కరెన్న, తండవ తిప్పన్న, కావలి నరసింహ మూర్తి, వెంకటస్వామి, సురేష్, బాబు, నాగేంద్రప్ప, మారుతి, సుబ్బరాయుడు, ముత్యాలప్ప, ప్రకాష్, విజయ్, వెంకటేషులు, వెంకటేశప్ప, ముత్యాలమ్మలు, కళ్యాణదుర్గం మండలం నూసికొట్టాల తండా గ్రామానికి చెందిన 7 కుటుంబాలు, ఎమ్ కొండాపురం గ్రామం నుంచి 3కుటుంబాలు కళ్యాణదుర్గం తెలుగుదేశం, బీజేపీ, జనసేన పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబు సమక్షంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయం ప్రజావేదిక వద్ద తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పుకుని తెలుగుదేశం పార్టీలోకి చేరారు.

## కళ్యాణదుర్గంలో అమిలినేని గెలుపు ఖాయం

### పార్టీ విశ్లేషకుల అభిప్రాయం



**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** కళ్యాణదుర్గం నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాల నుంచి అశేషంగా తెలుగుదేశం పార్టీ లోకి రావడం పట్ల నియోజకవర్గ వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ శ్రేణులు నూతన ఉత్తేజాన్ని నెలకొల్పిందని కళ్యాణదుర్గం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఉమ్మడి అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు ఎంట్రీతో కళ్యాణదుర్గంలో నూతన ఉత్తేజం నెలకొల్పిందని ప్రజల్లో అన్ని సామాజిక వర్గాల ఆత్మీయుల సమ్మేళనంలో భాగంగా నియోజకవర్గ వ్యాప్తంగా పలు ఆత్మీయ సమ్మేళనల కార్యక్రమాలు చేపడుతూ దుర్గం ప్రజల మనోభావాలకు అనుగుణంగా ఉండేందుకు అటు ప్రత్యక్ష పార్టీ అయినా వైఎస్ఆర్సిపి పార్టీకి ధీటుగా పలు కార్యక్రమాలు హోరెత్తేసే విధంగా ప్రచార కార్యక్రమాలు చేపడుతూ ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రజల ముంగిటకు అమిలి నేని సురేంద్రబాబు వెళుతూ కార్యక్రమాలను ఉద్దేశించి ఈ సందర్భంగా ప్రచార ఉద్యమం చేపట్టారు. ఈ సార్వత్రిక ఎన్నికల్లో అనూహ్యంగా తెలుగుదేశం పార్టీ తరపున అసెంబ్లీ అభ్యర్థి ప్రముఖ కాంట్రాక్టర్ అమిలినేని సురేంద్రబాబు అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థిగా నియమించడం పట్ల దుర్గంలో రాజకీయ వేడి సంతరించుకున్నప్పటికీ అందరికీ తెలిసిందే. అయితే మరింత గుబులు రేపిచ్చే విధంగా దుర్గం ప్రజలు ఆట తెలుగుదేశం పార్టీ తరపున సురేంద్ర బాబుకు మద్దతునిస్తారా లేదా వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి రంగయ్యను ఆదరిస్తారా అన్నది కళ్యాణదుర్గం నియోజకవర్గం ఆసక్తికరంగా ఉన్నప్పటికీ అయితే దుర్గం ప్రజల్లో తెలుగుదేశం పార్టీకి ఆదరించి పక్కాగా పార్టీని గెలిపించుకుంటారనేది బహిరంగంగా చర్చనీయాంశంగా పేర్కొన్నది అందరికీ తెలిసిన విషయం. అయితే ఇది తెలుగుదేశం విజయానికి పక్క విజయ సంకేతం అని నియోజకవర్గ ప్రజల అభిప్రాయంగా తేల్చేయడం కనబడుతుంది.

## తెలుగుదేశం పార్టీకి గుడ్ బాయ్ చెప్పిన 250 కుటుంబాలు

### ఎమ్మెల్యే వైవిఆర్, అనంతపురం పార్లమెంట్ సభ్యుడు శంకర్ నారాయణ సమక్షంలో వైసీపీలోకి చేరిక



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణం 1వ వార్డు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పాలు సుధాకర్ యాదవ్, 18వ వార్డు కురువ శివన్న, పాతగుంతకల్లు తిమ్మారెడ్డి వీరితో పాటు 250 కుటుంబాలు వీరశైవ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ యుగంధర్ రెడ్డి ఆధ్వర్యంలో శాసనసభ్యులు వై వెంకట్రామిరెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీని వీడి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి చేరడం జరిగింది. వీరందరికీ శాసనసభ్యులు వై.వెంకట్రామిరెడ్డి, అనంతపురం పార్లమెంటు సభ్యుడు శంకర్ నారాయణ లు పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలో ఆహ్వానించారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైనటువంటి బళ్లారి మాజీ మేయర్ ఆలూరు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు శశికళ మరియు గుంతకల్ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ నైరుతి రెడ్డి మాట్లాడుతూ సేవ్ గుంతకల్లు సేవ్ డెమోక్రసీ అంటూ మన గుంతకల్ నియోజకవర్గానికి ఒక బకాసురుడు వచ్చాడు గుంతకల్ నియోజకవర్గం ప్రజానీకం అప్రమత్తంగా ఉండి ఇలాంటి దృష్టి శక్తులను ఓటు అనే ఆయుధంతో తరిమి కొట్టాలని తెలియజేస్తూ వారు మొట్టమొదటి రోజు రాగానే తొడలు గొడుతూ మీసాల దువ్వుతూ రెచ్చిపోతున్నారని గుంతకల్ నియోజకవర్గం ప్రజలు కూడా మే 13వ తేదీన ఓటు అనే ఆయుధంతో తొడగొట్టి మీసం దివ్వి మిమ్మల్ని తరిమి తరిమి కొడతారని తెలియజేశారు ప్రశాంతతకు మారుపేరు గుంతకల్ అని అలాంటి గుంతకల్లులో ఇలాంటి దృష్టి శక్తులు ప్రవేశించడంతో గుంతకల్లులో తీవ్రమైన అలజడి వాతావరణం నెలకొనే పరిస్థితులు ఉన్నాయని అలాంటి వారి నుండి మన గుంతకల్ నియోజకవర్గాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ లు ఎన్ రామలింగప్ప, జింకల రామాంజనేయులు, వైస్ చైర్మన్ లు శ్రీమతి నైరుతి రెడ్డి, మైమున్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షులు ఎద్దుల శంకర్, మున్సిపల్ కౌన్సిలర్లు, వార్డ్ ఇన్చార్జిలు, కోఆప్షన్ సభ్యులు, ఎస్సీ సెల్ జిల్లా జనరల్ సెక్రెటరీ ముని, సచివాలయ కన్వీనర్లు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### పీసీసీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల

## రేపు ఉరవకొండ పర్యటన

### కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వై మధుసూదన్ రెడ్డి



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల ఏపీ న్యాయ యాత్రలో భాగంగా ఉరవకొండలో పర్యటించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వై. మధుసూదన్ రెడ్డి తెలిపారు. మంగళవారం వై. మధుసూదన్ రెడ్డి ఇండియా కూటమి నాయకులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. ఏపీ న్యాయ యాత్ర ప్రచార కార్యక్రమంలో భాగంగా పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల ఈ నెల 18న ( రేపు గురువారం ) ఉరవకొండ పర్యటన ఖరారైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా సాయంత్రం 5.30 గంటలకు పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద ఏర్పాటుచేసిన న్యాయ యాత్ర సభలో వైఎస్ షర్మిల ప్రసంగిస్తారని చెప్పారు. నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఇండియా కూటమి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని ఏపీ న్యాయ యాత్ర కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఉరవకొండ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వై. మధుసూదన్ రెడ్డి పిలుపునిచ్చారు.

## శ్రీరామ నవమి ఉత్సవాల కోసం 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసిన...ముంటిమడుగు కేశవరెడ్డి

**గార్లదిన్నె మేజర్ న్యూస్ :** మండలం పరిధిలోని మర్తా డు గ్రామంలో కొలువైన శ్రీరామ నవమి ఉత్సవాల కోసం రూ. 10000 ఆర్థిక సహాయం చేసిన ముంటి మడుగు కేశవరెడ్డి. ఈ సందర్భంగా శింగనమల నియోజకవర్గం ద్విసభ్య కమిటీ సభ్యుడు ముంటిమడుగు కేశవరెడ్డి మాట్లాడుతూ... దైవరూప కార్యక్రమాలకు ఆర్థిక సహాయం అందించడం ఎంతో సంతోషకరంగా ఉందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో అనంత పురం పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు ఆవుల కృష్ణయ్య , అనంతపు రం పార్లమెంట్ అధికార ప్రతినిధి గోసుల సుబ్బయ్య,మాజీ మండల కన్వీనర్ గోరకాటి వెంకటేష్, క్లస్టర్ 1 ఇంచార్జ్ ఆవుల శ్రీనివాసులు, మండల బీసీ సెల్ అధ్యక్షులు గిరమ్మ సోమశేఖర్, గ్రామ కమిటీ ఉపాధ్యక్షులు అనిఫ్, టీడీపీ నాయకులు బీరే సుబ్బన్న,సి. రామాంజినేయులు బొక్కసం చలపతి,అంచల తిక్కయ్య, మండల ఎస్సీ సెల్ కార్యదర్శి బూడిద కిష్ట వార్డ్ మెంబర్లు, బన్నాల రాము రామాంజి, మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు, శ్రేయోభిలాషులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## రాజీనామా అంటే తిరగబడండి

### వాలంటీర్లతో రాజీనామా డ్రామాలు ఇక ఆపండి

### మెడ మీద కత్తి పెట్టి రాజీనామాలు సిగ్గు చేటు... రాజీనామా అంటే వాలంటీర్లు తిరగబడండి మేమున్నాం

### వెట్టి చాకిరీ చేయించుకొని లబ్ధి కోసం వారిని పావులుగా వాడుతున్నారు

### ఇన్నేళ్లు వాడుకొని ఇప్పుడు బలి పశువులను చేస్తున్నారు



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గడిచిన ఐదు సంవత్సరాల కాలంలో కేవలం 5000 రూపాయలు వాలంటీర్లకు అందజేసి వారితో వెట్టి చాకిరీ చేయించుకుని ఇప్పుడు వారి మెడమీద కత్తి పెట్టి రాజీనామా చేయిస్తుండడం సిగ్గుపడాలని తెలుగుదేశం పార్టీ నాయకులు సోదరులు అభిప్రాయపడ్డారు. మంగళవారం వారు పత్రికా ప్రకటన విడుదల చేస్తూ రాష్ట్రంలో వాలంటీర్లు ఎక్కడ స్వచ్ఛందంగా రాజీనామా చేయడం లేదని తేల్చి చెప్పేశారు. వైకాపా నాయకులు వారి మెడ పైన కత్తి పెట్టి రాజీనామా చేయిస్తున్నట్లు వారు ఆరోపించారు. వారి ఆరోపణల్లో నిజం లేకుంటే బహిరంగ చర్చకు లేదా వారి ఆత్మసాక్షికైన నిజమేంటో చెప్పుకోవాలని హితవు పలికారు. రాజకీయ దురుద్దేశంతోనే వారి బతుకుల్లో మట్టి కొడుతున్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వాలంటీర్లకు గౌరవ వేతనంగా పదివేల రూపాయలు అందజేసి వారి సేవలను వినియోగించుకుంటామన్న తెలుగుదేశం పార్టీ పిలుపుమేరకు వైకాపా నాయకులు ఉలిక్కిపడి వాలంటీర్ల పొట్ట కొట్టడానికి సిద్ధమయ్యారని తెలిపారు.

### రాజీనామా అని నాయకులు ఒత్తిడి చేస్తే తిరగబడండి

రాజీనామా చేయాలంటూ వైకాపా నాయకులు ఒత్తిడి చేస్తే వాలంటీర్లందరూ ముకుమ్మడిగా తిరగబడాలని తెలుగుదేశం నాయకులు వారినీ కోరారు. వారి మాటలు విని రాజీనామాలు చేసి బలి పశువులు కావద్దని ఈ సందర్భంగా వాలంటీర్లకు వారు హితవు పలికారు. తెలుగుదేశం పార్టీ కచ్చితంగా అధికారంలోకి వస్తుందని మీ బంగారు భవిష్యత్తుకు తెలుగుదేశం పార్టీ గ్యారంటీ అని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

## నేడే శ్రీరామనవమి ఉత్సవాలు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని నక్కలపల్లి, బూదిగుమ్మ, రమనేపల్లి, దుద్దేకుంట, తగ్గుపర్తి, బెలుగుప్ప గ్రామాలలో బుధవారం ఘనంగా శ్రీరామనవమి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఉదయం నుంచి సీతారాములకు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం సీతారామ కళ్యాణ ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తారని ఇప్పటికే సీతారాముల దేవస్థానాలు ముస్తాబు అయ్యాయి ఆలయ కమిటీ సభ్యులు అర్చకులు తెలిపారు.

## కొనసాగుతున్న వాలంటీర్ల రాజీనామా పర్వం



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ మండలం, కళేకుర్తి గ్రామ సచివాలయం పరిధిలో పనిచేసే 7మంది గ్రామ వాలంటీర్లు రాజీనామాలు చేసి ఇంచార్జి ఎంపీడీవో గుడేన్న కి మరియు గ్రామ పంచాయతీ సెక్రెటరీ గంగాధర్‌కు రాజీనామాను వాలంటీరులు అందజేశారు. గ్రామ వాలంటీర్లు మాట్లాడుతూ జగనన్న కోసం పనిచేసి మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుంటామని అలాగే రాయదుర్గం నియోజకవర్గం ఎమ్మెల్యేగా మెట్టు గోవింద రెడ్డి ని మరియు అనంతపురం పార్లమెంట్ అభ్యర్థి శంకర్ నారాయణని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని తెలియజేశారు. మహేంద్ర, భారతి, ఎర్రిస్వామి, మధు, ఆంజనేయులు, ప్రశాంతి, సునీత రాజీనామా చేశారు. మధు ప్రశాంతి సునీతమ్మ వాలంటరీలు ప్రభుత్వం ఇచ్చిన డివైజ్‌లు, సెల్లు, సిమ్ కార్డు సరెండర్ చేసిన దానికి వారి రాజీనామాను ఆమోదించారు. మిగిలిన నలుగురు సిమ్ కార్డు డివైసర్ సెల్లు సరెండర్ చేసిన వెంటనే వారికి కూడా రాజీనామా ఆమదిస్తామని ఎంపీడీవో గూడెన్న తెలిపారు. అలాగే గంగలాపురం సచివాలయం సంబంధించిన 6మంది వాలంటరీలు పంచాయతీ సెక్రెటరీ అయ్యప్ప కి రాజీనామా సమర్పించడంతో వారిని ఆమోదించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఉషారాణి, ఆ గ్రామ సర్పంచ్ భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వానికి
# మళ్లీ అవకాశం ఇవ్వండి

ఉంతకల్లు గ్రామంలో ఎన్నికల ప్రచారం చేస్తున్న మెట్టు యశోదమ్మ, నాయకులు



**డి హీరేహాల్, మేజర్ న్యూస్ :** బొమ్మనహాల్ మండలం ఉంతకల్లు గ్రామంలో "ఇంటింటికి మెట్టు" కార్యక్రమం భాగంగా ఎన్నికల ప్రచారం నిర్వహించిన మెట్టు గోవింద్ రెడ్డి సతీమణి మెట్టు యశోదమ్మ కి పూలదండలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ కరపత్రం పంపిణీ చేస్తూ ప్రతి ఒక్కరిని మర్యాదపూర్వకంగా కలిసి మీ అమూల్యమైన ఓటును ఫ్యాను గుర్తుపై వేసి రాయదుర్గం ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవింద రెడ్డి ని, అనంతపురం పార్లమెంట్ అభ్యర్థి శంకర్ నారాయణని అత్యధిక మెజారిటీతో గెలిపించవలసిందిగా కోరారు. ఈ సందర్భంగా మెట్టు యశోదమ్మ మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుంటే మరిన్ని సంక్షేమ పథకాలు పొందే అవకాశం ఉందన్నారు. కూటమి నాయకులు చెబుతున్న కల్లబొల్లి మాటలను నమ్మవద్దన్నారు. జగనన్నపై ఎన్ని కుట్రలు చేసిన అంతిమ విజయం వైయస్ఆర్ సీపీదే అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్దలు వైసీపీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మురుగు నీరు రోడ్ల మీద
## పారకుండా చర్యలు చేపడతాం

ఎన్నికల ప్రచారంలో అమిలినేని కుటుంబం



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** శెట్టూరు మండలం చిన్నంపల్లి గ్రామంలో తెలుగుదేశం, బీజేపీ, జనసేన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబు సతీమణి రమాదేవి, కుటుంబ సభ్యులు ఇంటింటికి తిరుగుతూ చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగారు. ఈ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో కనీసం రోడ్లమీద పారుతున్న మురుగును కూడా శుభ్రం చేయించలేకుండా ఉన్నారంటే ఎంత దౌర్భాగ్యమో అర్థం చేసుకోవాలని తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మురుగు రోడ్ల మీద పారకుండా చర్యలు చేపడతామని భరోసా ఇచ్చారు. అందుకు ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## వడదెబ్బ సోకకుండా గ్రామస్తులు
# జాగ్రత్తలు పాటించాలి

రాకెట్ల సిహెచ్ఓ నాగ రంగయ్య



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** వేసవి ఎండలు మండుతున్న నేపథ్యంలో గ్రామస్తులు వడదెబ్బ పట్ల అప్రమత్తంగా ఉండాలని, వడదెబ్బకు గురికాకుండా అవసరమైన జాగ్రత్తలు పాటించాలని సి హెచ్ ఓ నాగ రంగయ్య తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని చిన్న ముష్టూరు, రాకెట్ల గ్రామాల్లో వైద్య ఆరోగ్య సిబ్బంది వడదెబ్బ పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు. వైద్యాధికారి డాక్టర్ వెంకటేష్ నాయక్ ఆదేశాల మేరకు సిహెచ్ఓ నాగ రంగయ్య వడదెబ్బ సోకకుండా పాటించాల్సిన జాగ్రత్తలను ప్రజలకు దిశా నిర్దేశం చేశారు. ప్రజలు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల మధ్య ఎండలో తిరగరాదని తెలిపారు. అలా తిరిగితే వడదెబ్బ తగిలే ప్రమాదం ఉందని సూచించారు. ఎక్కువ సమయం ఎండలో పనిచేయడం వల్ల శరీరంలో నీరంతా చెమట రూపంలో వెళ్లిపోవడం, శరీరం నిర్జలీకరణ కు గురై వడదెబ్బ తగులుతుందని చెప్పారు. అధిక జ్వరం, తలనొప్పి, మగతగా ఉండటం, అధిక దాహం వేయడం, తూలుతూ నడవడం లాంటి లక్షణాలు వడదెబ్బ కు సూచనగా తెలిపారు. వడదెబ్బ లక్షణాలు ఉన్న బాధితులను వెంటనే నీడ పాటుకు చేర్చి దుస్తులు వదులు చేసి ఒళ్లంతా తడి గుడ్డతో తుడవాలని చెప్పారు. వీలైనంత త్వరగా ఓఆర్ఎస్ ద్రావణం తాగించి ఆసుపత్రికి తరలించాలని సూచించారు.

తాగునీరు అందుబాటులో ఉంచుకోవాలని, కాలికి చెప్పులు ధరించి, తలకు టోపీ లేదా రుమాలు పెట్టుకోవాలన్నారు. నల్లటి దుస్తులు ధరించరాదని, తెల్లటి కాటన్ దుస్తులు ధరించాలని, మద్యపానం, ధూమపానం అలవాటు మంచిది కాదని, మసాలా ఆహారపు అలవాట్లకు దూరంగా ఉండాలని తెలిపారు. రాకెట్లలో ఏఎన్ఎం పద్మావతి వ్యవసాయ కూలీలు, ఉపాధి కూలీలకు వడదెబ్బ పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ శేఖర్, ఎం ఎల్ హెచ్ పి హిమబిందు, ఏఎన్ఎం హేమలత, సి ఓ భగవాన్ దాస్ పాల్గొన్నారు.





## నన్ను ఆశీర్వదించండి..
## అభివృద్ధి చేస్తా - మెట్టు గోవిందరెడ్డి

**డి హీరేహాల్, మేజర్ న్యూస్ :** రాయదుర్గం వైసీపీ అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి మదేనహళ్లి, లింగమ్మనల్లి, జాజురకల్, ఇర్దేహాల్ గ్రామలలో విశృత ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నన్ను ఆశీర్వదించండి రాయదుర్గం నియోజకవర్గం అభివృద్ధి చేస్తా అని ప్రజలకు ఆయన అన్నారు గత ఐదు సంవత్సరాలు నుండి రాష్ట్రంలో అభివృద్ధి చెందిందని మరొకసారి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రాల ఉత్తోపాటు నియోజకవర్గాల అభివృద్ధి చెందుతుందని ఆయన ప్రజలకు వివరించారు. రాయదుర్గం అభివృద్ధి చెందాలంటే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గ్రామ ప్రజలను విజ్ఞప్తి చేశారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత ప్రజల ముంగిటకే ఎన్నో సంక్షేమ పథకాలు అమలుపరిచిన ప్రభుత్వం వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు ప్రతి గ్రామంలో రోడ్లు, నీరు, నాడు నేడు, స్కూలు తదితర సేవా కార్యక్రమాలు ఎన్నో చేపట్టి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి బాటలో నడిపిన ఏకైక ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి ఉన్నారన్నారు గత తెలుగుదేశం ప్రభుత్వంలో జన్మభూమి కమిటీలకే ప్రజలు లంచాలు ఇవ్వక అభివృద్ధి నేర్చుకోలేదన్నారు అయితే వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒక్క రూపాయి లంచం తీసుకోకుండా ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రజల ముంగిటకే అందిస్తూ గ్రామాల అభివృద్ధికి అహర్నిశలు శ్రమ పడే వైఎస్ జగన్మోహన్ రెడ్డి ను రాయదుర్గం నియోజకవర్గం వైసీపీ అభ్యర్థి నన్ను గెలిపించాలని ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు. అనంతరం ఈ గ్రామాల నుండి మెట్టు గోవిందరెడ్డి ప్రచారానికి విస్తృతంగా ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ వన్నూరు స్వామి, రాళ్ల తిమ్మారెడ్డి, రెహమతుల్లా, జాజర్కల్ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, మంజునాథ్, జయరామరెడ్డి, నాగ, గొల్ల సురేష్, తొండే వెంకటేశులు, నల్లబండ్ల వన్నూరప్ప, శివారెడ్డి, సోమలాపురం సర్పంచ్ సుదర్శన్ రెడ్డి, నాగలాపురం అంజి రెడ్డి సర్పంచులు, ఎంపిటిసిలు, జడ్పిటిసిలు, వైఎస్ఆర్సిపి నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## ప్రచార పర్వంలో
# దూసుకుపోతున్న ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట

## కందికుంట వెంట
## తరలివస్తున్న గ్రామాల ప్రజలు

హారతులతో మహిళలు స్వాగతాలు

**గాండ్లపెంట, మేజర్ న్యూస్ :**
కదిరి ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్ ఇంటింటా ప్రచార కార్యక్రమం లో దూసుకుపోతున్నారు. మంగళవారం మండల పరిధిలోని మలమీద పల్లి పంచాయతీ లోని సామచేనుబైలు, మలకవారిపల్లి, బనాన్ చెరువుపల్లి, కోటూరు, మలమీదపల్లి గ్రామాలలో ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని కొనసాగించారు. ఇంటింటికి వెళ్లి వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు కందికుంట వెంకటప్రసాద్ విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ హామీలను వివరించారు. అంతేకాకుండా మండలంలో నెలకొన్న సమస్యలు పరిష్కారానికి విష్ చేస్తానని ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట ప్రజలకు హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట రాక సందర్భంగా



మహిళలు అధిక సంఖ్యలో గ్రామాల శివారుకు చేరుకొని హారతులు పడుతూ స్వాగతం పలికారు. గ్రామాల్లో కందికుంట పర్యటిస్తూ ఎంఎల్ఏ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని వచ్చే ఎన్నికల్లో తనను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే మీ నాయకుడిగా మీ సేవకుడిగా ఉంటూ మీ సంక్షేమానికి పాటుపడతానని తెలియజేశారు. వారి వెంట టిడిపి నాయ కులు పాల్గొన్నారు.



## తెదేపాతోనే బడుగులకు న్యాయం..

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్: తెలుగుదేశం అధికా రంలోకి వస్తేనే బడుగు, బలహీన వర్గాల వారికి సమ న్యాయం జరుగు తుందని పలువురు దళిత నాయకులు ఎస్సీ కాలనీలో మంగళవారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో నాయకుల పేర్కొన్నారు. పుట్టపర్తి నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థిని పల్లె సింధూ ర రెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపిం చాలని నాయకులు ఎస్సీ కాలనీలో విస్తృ తంగా ప్రచారం చేశా రు. ఎస్సీలకు తెలుగు దేశం పార్టీ ఏర్పడిన నాటినుండి అనేక సంక్షేమ పథకాలు వచ్చాయని, అలాగే రాజకీయంగా కూడా ప్రాధాన్యత కల్పించిం దని ప్రతి ఒక్కరూ మే 13న జరిగే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. వైకాపా ప్రభుత్వంలో రద్దు చేసిన సంక్షేమ పథకాలను తెలుగు దేశం పార్టీ, అధికారం లోకి రాగానే వాటిని యధావిధిగా కొనసా గిస్తుందని ఎస్సీ కాలనీ వాసులు తప్పనిసరిగా తెలుగుదేశానికి తమ సంపూర్ణ మద్దతును ఇవ్వాలని పేర్కొన్నా రు. హిందూపురం పార్లమెంటు అభ్యర్థి, బి కే పార్థసారథిని, అలాగే పల్లె సింధూర రెడ్డిని గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో, ఎస్సీ సెల్ జిల్లా నాయకులు బడిశం రామాంజి, నియోజక వర్గ నాయ కులు గంగాద్రి, తోపా టు అక్కులప్ప, మాజీ సర్పంచ్, నరసింహు లు, పలక గంగన్న శ్రీనివాసులు, రామంజి, కుల్లాయప్ప,తో పాటు పలువురు నాయకు లు, కార్యకర్తలు ఉన్నారు.

## 21న ఆరవ తరగతికి ప్రవేశ పరీక్ష..

గార్లదిన్నె మేజర్ న్యూస్ : స్థానిక ఏ.పీ.మోడల్ స్కూల్ (ఆదర్శ పాఠశాల) లో 2024-25 విద్యా సంవత్సరంలో ఆరో తరగతి ప్రవేశాల కోసం ఉద్దేశించిన ప్రవేశ పరీక్ష ఈ నెల 21న ఆదివారం గార్లదిన్నె మోడల్ స్కూల్ లో ఉంటుందని ప్రిన్సిపాల్ సతీష్ ఒక ప్రకటనలో తెలియజేశారు. హాల్ టికెట్లు వెబ్ సైట్ లో నుండి డౌన్లోడ్ చేసుకోవచ్చు, కావాల్సిన వారు పాఠశాల దగ్గరకు శనివారం లోగా వచ్చినచో ప్రింట్ తీసి ఇవ్వబడును. ఆదివారం ఉదయం 9 గంటలకు విద్యార్థులు పాఠశాల వద్దకు చేరుకో వలసి ఉంటుంది. పరీక్ష ఉదయం 10 గంటల నుంచి 12వరకు ఉంటుంది. విద్యార్థులు హాల్ టికెట్లు https://cse.ap.gov.in or https://apms.apcfss.in/ Student login.do. వెబ్ సైట్లు నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చునని ప్రిన్సిపాల్ సతీష్ అన్నారు.

## నేడు అంతర్జాతీయ హిమోఫిలియా దినోత్సవం

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నేడు అంతర్జాతీయ హిమాఫిలియా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా హిమోఫిలియా సొసైటీ వ్యవస్థాపకుడు కృష్ణమూర్తి తెలిపారు. వరల్డ్ ఫెడరేషన్ ఆఫ్ హిమోఫిలియాను స్థాపించిన ఫ్రాంక్ స్నాబెల్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఏప్రిల్ 17వ తేదీని ఏటా ప్రపంచ హిమోఫిలియా దినోత్సవం గా నిర్వహించడం ఆనవాయితీగా మారిందని తెలిపారు. హిమోఫిలియా మరియు ఇతర రక్తస్రావం రుగ్మతల గురించి అవగాహన పెంచడానికి ఈ సందర్భం ఒక వేదికగా ఉపయోగపడుతుందన్నారు. ప్రపంచ హిమోఫిలియా దినోత్సవం 2024 థీమ్ అందరికీ సమానమైన యాక్సెస్: అన్ని రక్తస్రావం రుగ్మతలను గుర్తించడం. ఈ థీమ్ అందరికీ చికిత్సను , వారసత్వంగా వచ్చే రక్తస్రావం రుగ్మతలతో బాధపడుతున్న ప్రతి వ్యక్తికి వారి రక్తస్రావం పరిస్థితి లింగం వయసు లేదా స్థానంతో సంబంధం లేకుండా సంరక్షణ ప్రాప్యత ఉండే సమాజాన్ని తెలియజేస్తుంది అని ఆయన అన్నారు.

## శివరామ్ ప్రతాప్‌ను సన్మానించిన జయరాం

కదిరి టౌన్, మేజర్ న్యూస్ : కదిరి నియోజక వర్గానికి చెందిన న్యాయవాది, తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు గాజుల శివరామ్ ప్రతాప్ తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా పార్టీ అధిష్టానం నియమించింది. సందర్భంగా వారికి భారతీయ జనతా పార్టీ శ్రీ సత్య సాయి జిల్లా సమాచార చట్ట హక్కు (ఆర్టీఐ) జిల్లా కన్వీనర్ జయరాము లు కదిరి వారి నివాసం లో మర్యాద పూర్వ కంగా కలసి శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలియ జేసారు.



# రాష్ట్ర అభివృద్ధి టీడీపీతోనే సాధ్యం

- వైసీపీ పాలనకు చరమగీతం పాడుదాం - గ్రామ గ్రామాన బాలయ్య నినాదం
- బ్రహ్మ రథం పడుతున్న ప్రజలు - టేకులోడుకు రిజర్వాయర్ రావాలంటే బాలయ్య అధికారంలోకి రావాలి




చిలమత్తూరు, మేజర్ న్యూస్ : నియోజక వర్గం అభివృద్ధి కోసం హిందూపురం ఎమ్మెల్యే బాలయ్య అహర్నిశలు శ్రమిస్తున్నారని ఎమ్మెల్యే సతీమణి వసుంధర పేర్కొన్నారు. తెదేపా అధికారంలోకి రాగానే యువతకు పరిశ్రమలను తీసుకొచ్చి ఉపాధి అవకాశం కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. మంగళవారం చేనేపల్లి, చిలమత్తూరు బీసీ కాలనీ, వడ్డీ చెన్నంపల్లి, తుమలకుంట, ఆరుమాకులపల్లి, టేకులోడు, దీనికిత్తేపల్లి, గ్రామాల్లో ఎన్నికల ప్రచార నిర్వహించారు. గ్రామ గ్రామాన జై బాలయ్య, జై బాలయ్య అంటూ హారతిలు ఇచ్చి బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భముగా ఆమె మాట్లాతూ ప్రజలందరికి శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజెశారు. లేపాక్షి హబ్ 8,844 ఎకరాల పొలం వృథాగా ఉన్నాయి. వాటిని తీసుకొని అనేక కంపెనీలు తీసుకురావచ్చున్నారు. పెనుకొండ లోని కియా ఫ్యాక్టరీ మన ప్రభుత్వంలోనే ఇది సాధ్యం కావడం జరిగింది అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ప్రజలపై మోయలేని భారం పెట్టి0ధన్నారు. టీడీపీ హయాంలోనే చిలమత్తూరు మండలములోని గ్రామ గ్రామానికి తారు రోడ్లు వేశారు. రూ.2లకే 20 లీటర్ల శుద్ధ జల నీటిని అందించే వారున్నారు. ప్రస్తుత ప్రభుత్వంతో ప్రజలు విసిగిపోయి ఉన్నారు అన్నారు. తెదేపా అధికారంలోకి రాగానే ప్రజలకు సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తామన్నారు. మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం చేయవచ్చు అన్నారు. యువతకు 20 లక్షల ఉపాధి అవకాశాలు లేదా నెలకు 3000 నిరుద్యోగ భృతి కల్పిస్తామన్నారు. పాఠశాలకు వెళ్లే ప్రతి విద్యార్థికి ఏడాదికి 15000 రూపాయలు ఇస్తామన్నారు. ప్రతి రైతుకు ఏటా 20,000 ఆర్థిక సాయం అందజేస్తామన్నారు. ప్రతి మహిళకు నెలకు 1500 రూపాయలు ఇవ్వనున్నట్లు ఆమె పేర్కొన్నారు. ప్రజలు తమ ఓటునే ఆయుధంగా భావించి మీ అమూల్యమైన రెండు ఓట్లను ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ, అభ్యర్థి పార్థసారథి గారికి వేయాలని సూచించారు. గత రెండు రోజులుగా జరుగుతున్న ఎన్నికల ప్రచారం లో మహిళలు హారతులు ఇచ్చి బ్రహ్మ రథం పడుతున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, బిజెపి, జనసేనా, మండల నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాలు నాయకులు, పాల్గొన్నారు



## ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డికి అడుగడుగునా బ్రహ్మరథం పట్టిన ప్రజానీకం



**అమడగూరు, మేజర్ న్యూస్:** మండలంలోని కొట్టువారిపల్లి గ్రామపంచాయతీ ప్రజలు పుట్టపర్తి శాసనసభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డికి అడుగడుగునా బ్రహ్మరథం పట్టారు. మంగళవారం జవకల, కొట్టువారిపల్లి, కంచ రవాండ్లపల్లి, బాలప్ప గారిపల్లి, సానే వారి పల్లి, దిగువ గువ్వలపల్లి, ఎగువ గువ్వల పల్లి, ఎర్రగుండ్ల వారి పల్లి గ్రామాలలో ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే దుద్దుకుంట ఇంటింటికి తిరిగి జగ నన్న చేపట్టిన నవర త్నాలను వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి మాట్లాడు తూ పుట్టపర్తి నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో ఉన్న 193 చెరువులు నింపి రైతుల కళ్ళలో ఆనందం చూస్తానని ఇప్పటికే ముఖ్యమంత్రి జగనన్న అశ్విరాదంతో పనులు ప్రారంభించా మన్నారు. అలాగే ప్రతి మండలంలోనిఓ కంపెనీని స్థాపించి నిరుద్యోగ సమస్య తీరుస్తానన్నారు. అనంతరం ఇంటింటికి వెళ్లి జగనన్న చేపట్టిన సంక్షేమ పథకాలు, పుట్టపర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి చేపట్టిన అభివృద్ధి పనులైన సిసి రోడ్లు, తారు రోడ్లు, పేదలకు పక్కా ఇల్లు తదితర వాటిని ప్రజలకు వివరించారు. ముఖ్య మంత్రి జగనన్న, పుట్టపర్తి శాసనసభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డిని మరోసారి గెలిపించాలని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమం లో ఎంపీపీ గజ్జల ప్రసాద్ రెడ్డి, జడ్పిటిసి శివశంకర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి పొట్ట పురు షోత్తం రెడ్డి, మాజీ ఎంపీపీ నరేందర్ రెడ్డి, సర్పంచులు ఆదినారా యణ, శ్రీధర్ రెడ్డి, మోహన్ రెడ్డి, ప్రకాష్ రెడ్డి, సురేందర్ రెడ్డి,శంకర, ఎంపీటీసీలు సురేందర్ రెడ్డి, పెద్దపయ్య, బట్రాజుల సంఘం రాష్ట్ర డైరెక్టర్ మధుసూదన్ రాజు, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ శేషురెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ జయప్ప, మండల బూత్ కమిటీ కన్వీనర్లు రంగారెడ్డి, నరసింహారెడ్డి, లచ్చి, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యక ర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

### - టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పల్లె సింధూర రెడ్డి



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్: రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబు నాయుడు తోనే సాధ్యమని అందుకు అందరూ తెలుగుదేశం పార్టీని ఆదరించి, అభిమా నించాలని పుట్టపర్తి ఎన్ డి ఏ కూటమి అభ్యర్థిని పల్లె సింధూర రెడ్డి అన్నా రు. మంగళవారం ఆమె ఎన్నికల ప్రచారం లో భాగంగా మండలం లోని తిప్పేపల్లి, ఎస్సీ కాలనీ, ఎస్టీ కాలనీ, ఉండ్లవారి పల్లి, గ్రామంలో పర్యటిం చారు. ఈ సందర్భంగా ఆమె తెదేపా ప్రవేశపె ట్టిన సూపర్ సిక్స్ హామీలు అన్ని వర్గాల వారికి న్యాయం జరుగుతుందని ప్రజలకు వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. మే 13న జరిగే ఎన్నికల్లో సైకిల్ గుర్తు కు ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాల ని కోరారు. వైకాపా ప్రభుత్వంలో అన్ని ధరలు పెరిగాయని పేదలకు పెను భారంగా ఉందని, ఇది గ్రహించి చంద్రబాబుని ముఖ్యమంత్రి చేసుకోవలసిన బాధ్య త మనందరిపై ఉంద న్నారు. రాష్ట్ర అభివృద్ధి పారదర్శ కంగా జరగాలంటే సైకిల్ కు ఓటు వేయా లని అభ్యర్థించారు. ఇంతకుముందు నాయకులు, కార్యక ర్తలు ఆమెకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ జయచంద్ర, మాజీ జెడ్పిటిసి పిట్ట ఓబుల్ రెడ్డి, శివారెడ్డి, సతీష్, సుధాకర, రామచంద్ర రెడ్డి, మస్తానమ్మ, సుధాకర్ రెడ్డి, నారాయణరెడ్డి, కరుణాకర్ రెడ్డి, బైరిశె ట్టి, నర్సింలు, చవట కిష్టయ్య, చంద్ర, హరి, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



## ఒకరి అరెస్టు... 50 మద్యం బాటిళ్లు స్వాధీనం

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : అనంతపురం త్రీటౌన్ సి.ఐ ధరణీ కిశోర్, ఎస్సై గోపాలుడుల ఆధ్వర్యంలో పోలీసులు స్థానిక కళావతమ్మ కాలనీకి చెందిన చెడిపోతుల యోగానంద్ ను అరెస్టు చేశారు. పక్కా రాబడిన సమాచారంతో ఇతనిని స్థానిక నీలిమ కూడలి వద్ద పట్టుకుని 50 మద్యం బాటిళ్లు మరియు ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్నారు. ఒక్కో మద్యం దుకాణం నుండీ 3 మద్యం బాటిళ్లు సేకరించి 50 అయ్యాక వాటిని అధిక ధరలకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నట్లు పోలీసుల విచారణలో తేలింది. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## జిల్లాలో వేర్వేరుగా ముగ్గురి అరెస్టు..

**– 102 మద్యం బాటిళ్లు, 80 కర్నాటక టెట్రా పాకెట్లు, ద్విచక్ర వాహనం స్వాధీనం**



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాల మేరకు జిల్లాలోని అనంతపురం త్రీటౌన్, నార్పల, కంబదూరు పోలీసులు వేర్వేరుగా ముగ్గుర్ని అరెస్టు చేశారు. వీరి నుండీ వేర్వేరుగా102 మద్యం బాటిళ్లు, 80 కర్నాటక టెట్రా పాకెట్లు, ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్నారు. ఈ వివరాలు...

**ఒకరి అరెస్టు... 52 మద్యం బాటిళ్లు స్వాధీనం**

నార్పల మండలం దుగుమర్రికి చెందిన నారాయణస్వామిని అరెస్టు చేసి ఇతని నుండీ 52 అక్రమ మద్యం బాటిళ్లు (క్వార్టర్ బాటిళ్లు ) స్వాధీనం చేసుకున్నామని ఎస్సై రాజశేఖర్ రెడ్డి తెలిపారు. ఒకరి అరెస్టు... 80 కర్నాటక టెట్రా పాకెట్లు స్వాధీనం కంబదూరు మండలం మర్రిమేకలపల్లిలో ఒకర్ని (మహిళ) అరెస్టు చేసి ఆమె ఇంటి వద్ద 80 కర్నాటక టెట్రా పాకెట్లు స్వాధీనం చేసుకున్నామని ఎస్సై పి.వై.ఆంజనేయులు తెలిపారు.

## పిఎస్ఎఫ్ఐ నూతన రాష్ట్ర కమిటీ ఎన్నిక..

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : భారత విప్లవ కమ్యూనిస్టు పార్టీ అనుబంద విద్యార్థి సంఘం ఆర్ సిపిఐ ప్రోగ్రెసివ్ స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా పిఎస్ఎఫ్ఐ రాష్ట్ర నూతన కమిటీని విజయవాడ ప్రెస్ క్లబ్ లో జరిగిన సమావేశం లో ఎన్నుకున్నారు. కార్యక్రమానికి జాతీయ కార్యదర్శి కామ్రేడ్ మయూరి ఆర్ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్.సతీష్ వీరి ఆధ్వర్యంలో,రాష్ట్ర అధ్యక్షులుగా కె.ప్రతిభా భారతి, కార్యదర్శిగా సిపి నాగేంద్రను, రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎస్.అబ్దుల్ ఆలం, రాష్ట్ర సహాయ కార్యదర్శిగా శివ,కమిటీ మెంబర్లుగా రవి,సాయిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి విద్యారంగ సమస్యల కోసం రాజీలేని పోరాటం చేస్తూ ముందుకు సాగుతామని అని కేంద్ర ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానం తీసుకొచ్చి విద్యార్థులకు విద్యను అందని ద్రాక్షగా చేసినటువంటి కేంద్ర ప్రభుత్వం అని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థుల సమస్యల పైన రాజులేని పోరాటాలు చేస్తామని తెలియజేశారు.




## 19 నుంచి ఎన్డీఏ కూటమి అభ్యర్థుల ప్రచారం

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : ప్రస్తుతం జరగనున్న పార్లమెంటు, శాసన సభ ఎన్నికల కార్యక్ర మంలో భాగంగా ముది గుబ్బ మండలంలో 19వ తేదీ నుంచి కూటమి అభ్యర్థులు ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు ఎంపీపీ ఆదినారా యణ యాదవ్, టిడిపి మండల కన్వీనర్ కరణం ప్రభాకర్, జన సేన కన్వీనర్ జయ చంద్ర, బిజెపి నాయ కులు సోమల ప్రకాష్ తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం మండల పరిధిలోని వలమి చర్లోపల్లి, సంకేపల్లి, గాండ్లవారిపల్లి ,బి. కొట్టాల, తదితర గ్రామా లలో ప్రజా సమీకరణ చేపట్టినట్లు వారు తెలిపారు, 19 వ తేదీన సంకేపల్లి సమీపాన గల పరుష మాలలో కొలువైన వీరనారాయణ స్వామి దేవాలయంలో హిందూ పురం పార్ల మెంట్ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బీకే పార్థసారథి, ధర్మవరం నియోజకవర్గ బిజెపి అభ్యర్థి సత్య కుమార్ యాదవ్, కదిరి మాజీ శాసనసభ్యులు పార్థ సారథి తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించి ఎన్నికల ప్రచారాన్ని చేపట్టనున్నట్లు వారు తెలిపారు. ప్రత్యేక పూజలు అనం తరం వలిమిచెర్లపల్లి, సంకేపల్లి, గాండ్లవా రిపల్లి, బ్రహ్మణపల్లి, బి కొట్టాలా, బీడీ మర్రి తంజర గ్రామాలలో పెద్ద ఎత్తున ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు, కేంద్ర రాష్ట్రాల



ఉజ్వల భవిష్యత్తుకు తెలుగుదేశం, బిజెపి, జనసేన కూటమిగా నిలచి ఎన్నికల బరిలో నిలవనున్నాయని రాష్ట్ర భవిష్యత్తును ఆశించి ప్రజలు కూటమి అభ్యర్థులకు అండగా నిలవాలని వారి ఈ సందర్భంగా గ్రామాలలో ప్రజలకు వివరించారు, ఈ కార్యక్రమంలో తెలు గుదేశం పార్టీ రాష్ట్ర రైతు సంఘం కార్యద ర్శి రమేష్ బాబు, ముదిగుబ్బ పట్టణ అధ్యక్షులు మనోహర్, ఆనంద్, గొడ్డుమర్రి మురళి, వీరాంజనే యులు, మహేష్, శంకర్, పోతులయ్య, నారాయణస్వామి, పలు గ్రామాలకు చెంది న మిత్రపక్ష పార్టీల కార్యకర్తలు నాయ కులు అభిమానులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో మళ్లీ వైసిపిదే అధికారం

- జగనన్న సంక్షేమ పథకాలే మా గెలుపు – రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి
- మాజీ ఎమ్మెల్యే అత్తర్ చాంద్ భాషా ఆధ్వర్యంలో వైసీపీలోకి చేరికలు
- ఆహ్వానించిన మంత్రి పెద్దిరెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి

**కదిరి, మేజర్ న్యూస్ :** చంద్రబాబు నాయుడు కూటమి కట్టుకొని వచ్చిన ఎన్నికల్లో రాష్ట్రంలో మళ్లీ వైసీపీ పార్టీని ప్రభంజనం సృష్టించి అధికారం చేపడుతుం దని రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి పేర్కొన్నా రు. మంగళవారం కదిరి నియోజకవర్గ పరిధిలో కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్ మక్బుల్ అహ్మద్, హిందూపురం పార్లమెంట్ అభ్యర్థి శాం తమ్మ లేక మద్దతుగా మంత్రి పెద్దిరెడ్డి ప్రచార సభలను నిర్వహిం చారు. మొదట గా నంబుల పూలకుంట మండలం లోని పెడ బల్లి, గాండ్ల పెంట, కదిరి, తనకల్లు, మండలాలలో వైసిపి నాయకులు కార్యకర్త లతో మంత్రి సమీక్ష సమావేశాలు నిర్వహిం చారు. కదిరి పట్టణం లోని మాజీ ఎమ్మెల్యే అత్తర్ చాంద్ బాషా ఆధ్వర్యంలో ఆయన అనుచరులు మంత్రి పెద్దిరెడ్డి సమక్షంలో వైఎస్ఆర్ సీపీలో చేరారు. మంత్రి పెద్దిరెడ్డి తో పాటు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్ మక్బుల్ అహ్మద్ పార్టీలో చేరిన నాయకులకు అభినం దనలు తెలియజే శారు. ఆపై దత్త ఫంక్షన్ హాల్ నందు వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వజ్ర భాస్కర్ రెడ్డి ఆధ్వర్యం లో పలువురు నాయ కులు మంత్రి పెద్దిరెడ్డి సమక్షంలో వైసీపీలో చేరారు. మంత్రి పెద్దిరె డ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో మళ్లీ వైసీపీ పాలన రాబోతోందని పేర్కొన్నారు. ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి పేద ప్రజలకు చేసిన మేలు.. జగనన్న ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలే మళ్లీ వైసీపీని అధికారంలోకి తీసుకొస్తా యని పేర్కొ న్నారు. గాంధీజీ కలలే కన్నా గ్రామ స్వరా జ్యన్నీ వాలంటీర్ వ్యవస్థ ద్వారా సీఎం జగన్ నిరూపించారని తెలిపారు. ఇంట్లో ఫ్యాన్ ఉండాలి..సైకిల్ ఇంటి బయట ఉండాలి.. తాగేసిన టీ గ్లాస్ సింక్ లో ఉండా లని ప్రజలు నిర్ణయా నికి వచ్చినట్లు తెలి పారు. కదిరి నియో జకవర్గంలో ముచ్చ టగా మూడోసారి వైసిపి గెలుపొందదడం ఖాయమని మంత్రి పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు కూటమి కట్టుకొని వచ్చిన ప్రజలంతా మా వైపే ఉన్నారని తెలియజేశారు. ఎందుకు నిదర్శనమే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేపడుతున్న మేమంతా సిద్ధం బస్సు యాత్రకు వస్తున్న ప్రజాదరణ అంటూ



మంత్రి పేర్కొన్నారు. అలాగే హిందూ పురం ఎంపీ స్థానాన్ని కూడా కైవసం చేసుకుంటా మని తెలిపారు. అనం తరం ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్ మబ్బులు మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలతో మళ్లీ అధికారం చేపడ తామన్నారు. కదిరి నియోజకవర్గ ప్రజలు మళ్లీ వైఎస్ఆర్సిపికి పట్టం కట్టడం



ఖాయమని తెలియజే శారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తనకు ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం కల్పించా రని, కదిరి ప్రజలకు సేవ చేసే భాగ్యం కల్పించిన ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డికి ధన్యవాదాలు తెలియ జేస్తున్నట్లు పేర్కొన్నారు. గ్రామాలలో ప్రచారానికి వెళ్తున్న సమయంలో ప్రజలు తనను ఎంతోగా ఆదరిస్తు న్నారని.. వారి ఆదరణ తన గెలుపుకు నిదర్శనమని పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే అత్తర్ చాంద్ బాషా మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలో ప్రతి ఒక్క కుటుంబం లబ్ధి పొందిందని.. వచ్చే ఎన్నికల్లో మళ్లీ వైసీపీదే అధికారం అన్నారు. కదిరి నియోజక వర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థి గెలుపుకై శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో మంత్రి ని వైసిపి నేతలు సన్మానించగా.. మంత్రి సైతం నాయకుల ను సన్మానించారు. ఎంపీ అభ్యర్థి శాం తమ్మ, అసెంబ్లీ ఇంచార్జ్ పూల శ్రీనివాసులు రెడ్డి, వైసిపి నేతలు డాక్టర్ భద్ర హారిప్ర సాద్, మాజీ సమన్వయకర్త ఎస్ఎండి ఇస్మాయిల్, డాక్టర్ బత్తల వెంకటరమణ, సాదత్ అలీ ఖాన్ తో పాటు కదిరి పట్టణ నాయ కులు, కౌన్సిలర్లు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి సమక్షంలో భారీగా చేరికలు

అమడగూరు, మేజర్ న్యూస్ : మండలంలోని జ వకల, గువ్వల పల్లి గ్రామాలలోని తెలుగుదేశం పార్టీకి చెందిన టిడిపి నాయ కులు, కార్యకర్తలు ఆ పార్టీని వీడి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి సమక్షంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా తెలుగు దేశం నుంచి చేరిన తెలుగుదేశం కార్య కర్తలు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగ నన్న, పుట్టపర్తి శాసనసభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి చేపట్టిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి చేరమన్నారు. తెలుగుదేశం నుంచి వైయస్సార్ కాం గ్రెస్ పార్టీకి చేరిన వారు బొంత రవీందర్ రెడ్డి, కే రామచంద్ర, లక్ష్మీదేవి, పద్మావతమ్మ, జనార్ద న్ రెడ్డి, పొట్టేలు రమే ష్, పొట్టేలు శంకర, ఎర్రగుండ్ల ప్రతాప్ రెడ్డి, పలు కుటుంబాలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీగా తోట త్రిమూర్తులను తొలగించాలి

**– వైసిపి నాయకులు దళితులపై దాడులు ఆపాలి..సాకే హరి**

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : గత 28 సంవత్సరాల క్రితం తూర్పుగోదావరి జిల్లాలో వెంకటాయపాలెం గ్రామంలో ఐదుగురు దళిత యువకులను శిరో ముండనం చేసిన్నట్లు కోర్టు శిక్ష ఖరారు చేసిన తోట త్రిమూర్తులను ఎమ్మెల్సీ పదవి తక్షణం తొలగించాలని ఎస్సీ,ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు.కోర్టు తీర్పుపై హర్షం వ్యక్తం చేశారు.ముఖ్యమంత్రి వైస్ జగన్ మోహన్ రెడ్డి ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులను వెంటనే తొలగించి పార్టీ నుండి బహిష్కరించాలని డిమాండ్ చేశారు.లేదంటే దళిత,గిరిజనుల ద్రోహిగా మిగిలి పోతారన్నారు.

## జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుందాం

**– కార్యకర్తల సమావేశంలో మంత్రి పెద్దిరెడ్డి**



తనకల్లు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కొక్కంటి క్రాస్ వద్దగల పోలం సిద్ధారెడ్డి ఫంక్షన్ హాల్ లో మంగళవారం వైసిపి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సమావేశానికి మంత్రి పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి , ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్ ముగ్గల్ అహ్మద్ హాజర య్యారు. మంత్రి మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో మనమందరము కష్టపడి జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్య మంత్రిని చేసుకుం దామని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రజలు ఐదు సంవత్స రాల సంక్షేమ పాలన చూస్తున్నారని అదే సంక్షేమ పాలనను కొనసాగించాలంటే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి గాను, ఎంపీగా శాంతమ్మను, ఎమ్మెల్యేగా మక్బూల్ అహ్మద్ గెలిపిం చుకోవాల్సిన ఆవశ్యకత ఉందని తెలిపారు. ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండాను మూడోసారి ముచ్చట గా కదిరిలో ఎగురవేయాలని కోరారు. అనంతరం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్ర మంలో అసెంబ్లీ ఇన్చార్జి పూల శ్రీనివాస రెడ్డి, బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ బత్తల హరిప్రసాద్, అత్తర్ చాంద్ బాషా, జక్కల ఆదిశేషు, మండల కన్వీనర్ మధుసూదన్ రెడ్డి, కొక్కంటి శ్రీనివాసులు నాయుడు, బైకు భాస్క ర్ రెడ్డి, నీలకంఠారెడ్డి, కొండా మల్లికార్జున, అశోక్ వర్ధన్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, మైనార్టీ నాయకులు బాబా ఫక్రుద్దీన్, కొండకమార్ల ముస్తఫ, కోఆప్షన్ సభ్యుడు రహంతుల్లా పోలం సిద్ధారెడ్డి, రామ్ దేశాయ్, బీరప్ప జనార్దన్ రెడ్డి, రమణా రెడ్డి, ఎంపీటీసీ హిమధర్ రెడ్డి, పీరా, పూల శంకర, పూల శీను, జెసిబి అలీ, లక్ష్మీపతి, గోరంట్ల కుల్లాయప్ప. నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జల్లిపల్లిలో ఘోర ప్రమాదం..

**– గ్యాస్ సిలిండర్ పేలి యువతి సజీవ దహనం – ప్రాణాలతో బయటపడిన యువతి తల్లి..**



**కూడేరు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని జల్లిపల్లి గ్రామం నందు తీవ్ర విషాదం చోటుచేసుకుంది. జాతీయ రహదారి ప్రక్కన ఉన్న హెూటల్ లో ప్రమాదవశాత్తు గ్యాస్ సిలిండర్ లీకై మంటలు చెలరేగాయి, ఈ ప్రమాదంలో బీఎస్సీ నర్సింగ్ సెకండియర్ చదువుతున్న ప్రత్యూష (20) అక్కడికక్కడే సజీవ దహనం కాగా అమ్మాయి తల్లి జ్యోతి ప్రాణాలతో బయటపడింది. విషయం తెలుసుకున్న కూడేరు పోలీసులు సిఐ శివ రాముడు తమ సిబ్బందితో హుటాహుటిన సంఘటన స్థలాన్ని చేరుకుని జరిగిన ప్రమాదమును తెలుసుకొని అగ్నిమాపక యంత్రం ద్వారా మంటలను అదుపు చేశారు, సంఘటన విషయం గురించి ఆరా తీయగా, జ్యోతి అనే మహిళ వంట చేస్తుండగా గ్యాస్ లీక్ అయి చీర అంటుకుని, అక్కడే ఉన్న పెట్రోల్ సీసాలు ద్వారా మంటలు చెలరేగినట్లు పోలీసులు సమాచారాన్ని రాబట్టారు, ప్రమాదానికి గురైన విద్యార్థి ప్రత్యూషను మంటలలో ఖాళీ బూడిదవడం జరిగినది, గ్రామంలో ఉన్న ప్రజలు వారి కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని గ్రామ ప్రజలుకోరారు, జరిగిన సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ శివ రాముడు విలేకరులకు తెలియజేశారు..